బీసీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

మినరల్ వాటర్ మోజు మానండి.. మిషన్ భగీరథ నీటినే వినియోగించండి: మంత్రి సీతక్క




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 89 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- శుక్రవారం 27 మార్చి 2026

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

## - ఆరోగ్యశ్రీ కింద 600 కోట్ల బకాయిలు పెట్టి వెళ్లారు

**ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించాం**

**విద్య,వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం**

**సిఎంఆర్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేశారు**

**అన్ని బాగోతాలు బయటపెట్టబోతున్నాం**

**అసెంబ్లీలో సిఎం రేవంత్ రెడ్డి**



**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పథకానికి రూ.600 కోట్లు బకాయిలు పెట్టి వెళ్తే తాము ప్రతినెలా రూ.89 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. ఇప్పటివరకు రూ.2,408 కోట్ల బిల్లులు చెల్లించామని అసెంబ్లీ సాక్షిగా తెలిపారు. ఏడో రోజైన గురువారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో సీఎం రేవంత్ ప్రసంగించారు. ఆరోగ్య శ్రీ కింద ప్రభుత్వాసుపత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేట్ ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు చెల్లించామని చెప్పుకొచ్చారు. 27 నెలల్లో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామని ఆయన వివరించారు. పేదలకు అన్యాయం జరుగుతోందని విపక్షాలు అపోహలు సృష్టిస్తున్నాయని.. బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఎలా దుర్వినియోగం చేశారో అందరికీ తెలుసంటూ విమర్శించారు. ఎవరి పీఏలు సీఎం రిలీఫ్ ఫండ్ కాజేశారో కూడా తెలుసంటూ చురకలు అంటించారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ నిధులను కొందరు తమ సొంత ఖాతాల్లో వేసుకున్నారని, దీనిపై విచారణ జరుగుతోందన్నారు. త్వరలోనే అన్నీ బయటకు వస్తాయని హెచ్చరించారు. తాము అధికారంలోకి వచ్చాక 27 నెలల్లో రూ.2,046 కోట్ల సీఎంఆర్ఎఫ్ కింద ఇచ్చామని పేర్కొన్నారు. గత ప్రభుత్వం అప్పుల భారాన్ని తమకు వారసత్వంగా ఇచ్చిందని, ఆ బకాయిలను తామే చెల్లిస్తున్నామని రేవంత్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్ గత ప్రభుత్వం మిగతా2లో...




## పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?


**మిషన్ భగీరథ పేరుతో డబ్బు దుబారా..**

**దీనిపై ఎక్కడికైనా వెళ్లి పరిశీలిద్దామా..?**

**సభలో బిఆర్ఎస్ సభ్యుల తీరుపై మండిపడ్డ భట్టి**

## కడియం , సంజయ్‌లపై విచారణ

**- విచారణ ఏప్రిల్ 16కు వాయిదా**






## నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

**పశ్చిమాసియా పరిస్థితులపై రాష్ట్రాలకు వివరించే ఛాన్స్**

**న్యూఢిల్లీ,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం మరింత అప్రమత్తమయ్యింది. ఈ క్రమంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ శుక్రవారం వర్చువల్‌గా సమావేశం కానున్నారు. శుక్రవారం మిగతా2లో...

## ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**- ఆలస్యం చేస్తే పరిస్థితులు మారిపోతాయి**

**- త్వరగా ఒప్పందానికి రావాలని హెచ్చరిక**




# ఏపీలో ఘోర ప్రమాదం





**మార్కాపురం జిల్లాలో టిప్పర్- ట్రావెల్స్ బస్సు ఢీ**

**బస్సులో చెలరేగిన మంటలు**

**14 మంది సజీవదహనం**

**15 మంది ప్రయాణికులకు గాయాలు..**

**మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి క్షతగాత్రుల తరలింపు - బస్సు హరేకృష్ణ ప్రయివేటు ట్రావెల్స్‌కు చెందినదిగా గుర్తింపు**


**- మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం : ఏపీ సీఎం ఆదేశం**

**మార్కాపురం,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో గురువారం తెల్లవారు జామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయివేట్ ట్రావెల్స్‌కు చెం దిన బస్సు మూలమలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. దీంతో బస్సులో క్షణాల్లో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 14మంది ప్రయాణికులు సజీవదహనమయ్యారు. 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదానికి గురైన బస్సు హరేకృష్ణ ప్రయివేటు ట్రావెల్స్ బస్సుగా గుర్తించారు.ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు

మిగతా2లో...

## నేడు శ్రీరామనవమి వేడుక

**● నగరంలో శోభాయాత్రకు భారీగా ఏర్పాట్లు ● యాత్ర మార్గంలో ట్రాఫిక్ ఆంక్షలు**



**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా హైదరాబాద్ నగరంలో శుక్రవారం ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉండనున్నాయి. సీతారాంబాగ్ దేవాలయం నుంచి కోఠిలోని హనుమాన్ వ్యాయామశాల వరకు శోభాయాత్ర జరగనుంది. మిగతా2లో...

## కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

**● ఇక్కడ పరిశ్రమలు ఉన్నవారు ఇక్కడే వెచ్చించేలా చూడాలి**

**● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం**



**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కంపెనీ లు,పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెడతానంటే ఎలా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇప్పటి వరకు వచ్చిన సీఎస్ ఆర్ ఫండ్స్ మెరుగు గా లేవని అన్నారు. రాష్టానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ రావాల్సిన అవసరం ఉందన్నారు. సీఎస్ఆర్ ఫండ్స్ మిగతా2లో...

## ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

**సర్వే నుంచి రిజిస్ట్రేషన్ వరకు.. అంతా ఒకే గొడుగు కిందకు**

**ఒకే క్లిక్‌తో సమస్త భూ సమాచారం**

**ప్రతి సర్వేనెంబర్‌కు భూధార్ నెంబర్**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ భూపరిపాలనలో సరికొత్త శకం ఆరంభం కాబోతోందని గత ప్రభుత్వ హయాంలో ధరణి తెచ్చిన చిక్కుముడులను విప్పుతూ, రైతులకు అత్యంత పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడమే లక్ష్యంగా కొత్తగా రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ( ఇంటిగ్రేటెడ్ డిజిటల్ ల్యాండ్ రికార్డ్స్ మేనేజిమెంట్ సిస్టమ్) ను ఏప్రిల్ 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేయనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,

మిగతా2లో...



## ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

**మైక్ కట్ చేయడం ద్వారా నిజాలు దాచారు**

**మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు**

**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఆరోగ్య రంగానికి సంబంధించిన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలపై ఎమ్మెల్యే హరీశ్ రావు ఘాటుగా స్పందించారు. అసెంబ్లీ వేదికగా తమ గళాన్ని వినిపించేం దుకు ప్రయత్నించినప్పటికీ, మైక్ ఇవ్వకపోవడంపై మిగతా2లో...

## లోక్‌భవన్‌లో మహాష్టమి వేడుకలు

**● శక్తి స్వరూపిణి అమ్మవారి పూజ ● పూజలో పాల్గొన్న గవర్నర్ దంపతులు**



**హైదరాబాద్, 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** శ్రీరామ నవమిని పురస్కరించుకుని చైత్ర నవరాత్రి మహాష్టమి వేడుకలు దివ్యశక్తి ఆరాధనకు ప్రతీక అని రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. గురువారం లోక్ భవన్ అధ్వర్యంలో తెలంగాణలో తొలిసారిగా సంస్కృతి కమ్యూనిటీ హాల్‌లో

మిగతా2లో...

# ఏపీలో ఘోర ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి)

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.2 లక్షల చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం ప్రకటించింది. మార్కాపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగిత్యాల నుంచి ఏపీలోని మార్కాపురం జిల్లా పామూరుకు వస్తున్న హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందిన ప్రయివేటు బస్సు రాయవరం సమీపంలోని పలకల క్వారీ వద్ద మలుపు తిరుగుతుండగా ఎదురుగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు, టిప్పర్ ఇంజన్‌ను బలంగా ఢీకొట్టింది. దీంతో బస్సులో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన 10మంది ప్రయాణికులు వెంటనే బస్సు దిగిపోయారు. మరికొందరు దిగే ప్రయత్నం చేస్తుండగానే దట్టమైన పొగ అలుముకోవడంతో బస్సులోనే 14 మంది సజీవ దహనమయ్యారు. 15 మందికి గాయాల య్యాయి. ఘటనాస్థలిని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తీసుకెళ్లారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని జాయింట్ కలెక్టర్ కల్పన కుమారి పరామర్శించారు. రిమ్స్ ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను కలిసి వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. **బస్సు కండీషన్ సరిగాలేకనే..** బస్సు కండీషన్ సరిగా లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని ప్రయాణికులు తెలిపారు. ఇదే విషయాన్ని బస్సు డ్రైవర్‌తో మాట్లాడినట్టు చెబుతున్నారు. ప్రమాదానికి ముందు బస్సును యర్రగొండపాలెం వద్ద గంటసేపు నిలిపి మరమ్మతులు చేపట్టారని అన్నారు. ఇదిలా ఉండగా ప్రమాద సమయంలో బస్సు స్టీరింగ్ స్టక్ అయ్యినట్టు బస్సు డ్రైవర్ చెబుతున్నారు. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. **మృతులకు రూ.5 లక్షల పరిహారం** మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ఏపీ క్యాబినెట్ భేటీలో చర్చ జరిగింది. మృతులకు ఏపీ మంత్రులు సంతాపం తెలిపి, బాధిత కుటుంబాలకు సానుభూతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. అదే విధంగా బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని మంత్రులు, అధికారులకు సూచించారు. **బస్సు ప్రమాద ఘటనపై సీఎం రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి ఏపీ అధికారులతో మాట్లాడాలని సీఎస్‌కు ఆదేశం** ఏపీలోని మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో పలువురు మృతి చెందడం.. కొందరికి తీవ్ర గాయాలవడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళ్తున్న నేపథ్యంలో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. మృతి చెందిన, గాయపడిన వారి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సహాయం అందేలా చూడాలని తెలిపారు. సీఎం ఆదేశాలతో ఏపీ సీఎస్‌తో సీఎస్ రామకృష్ణారావు మాట్లాడారు.

# నేడు రాష్ట్రాల సిఎంలతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్

(మొదటి పేజీ తరువాయి)

సాయంత్రం 6.30గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడనున్న ఆయన.. పశ్చిమాసియాలో పరిస్థితులు, భారత్ అనుసరిస్తున్న విధానాలను వివరించనున్నట్లు సమాచారం. ఆయా రాష్ట్రాల సన్నద్ధత, సహకారంపై చర్చించనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల ముఖ్య మంత్రులు మాత్రం ఈ సమావేశానికి దూరంగా ఉండనున్నట్లు తెలిసింది. అయితే, ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులతో కేబినెట్ సెక్రటరీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ప్రధాని-సీఎంల వీడియో కాన్ఫరెన్స్‌లో తీసుకున్న వివరాలను సీఎస్‌లకు వెల్లడించి.. ఆయా రాష్ట్రాల్లో అమలు చేసేలా కేబినెట్ సెక్రటరీ సూచించనున్నట్లు సమాచారం. ఇటీవల పార్లమెంటు ఉభయసభల్లో మాట్లాడిన ప్రధాని మోదీ.. యుద్ధం వల్ల ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్లిష్ట పరిస్థితులు దీర్ఘకాలం కొనసాగే అవకాశాలు ఉన్నాయన్నారు. ఇది పరీక్షా సమయమేనని తెలిపారు. సంక్షోభం నుంచి బయటపడటంలో రాష్ట్రాలన్నీ కేంద్రంతో కలిసి టీమ్ ఇండియాలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు ప్రజలు సిద్ధమై ఉండాలని కోరారు. ఈ క్రమంలోనే అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశానికి సిద్ధమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ సమావేశంలో పశ్చిమాసియా యుద్ధం కారణంగా తలెత్తిన సంక్షోభంపై కీలక సూచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో చమురు, గ్యాస్‌పై విపరీతంగా వదంతులు వ్యాపిస్తున్నాయి. మధ్యప్రాచ్యం యుద్ధం కొనసాగితే.. ఎదురయ్యే ఇబ్బందులను ఎలా ఎదుర్కోవాలన్న దానిపై మోడీ దిశానిర్దేశర చేయనున్నారు. గత నెల 28 నుంచి పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా లీ ఖమేనీ హతమయ్యాడు. దీంతో ఇరాన్ ప్రతీకార దాడులకు దిగింది. గల్ఫ్ దేశాల్లోని ఇంధన, గ్యాస్ క్షేత్రాలపై క్షిపణులతో విరుచుకుపడింది. అంతేకాకుండా హోర్ముజ్ జలసంధిని కూడా మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ కష్టాలు తీవ్ర స్థాయికి చేరాయి. ఇప్పటికే ఆయా దేశాల్లో అత్యవసర పరిస్థితులు అమలు అవుతున్నాయి. అలాగే భారత్‌లో కూడా కరోనా కాలం నాటి లాక్‌డౌన్ పరిస్థితులు వస్తాయంటూ పుకార్లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోడీ.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# పద్దులపై చర్చలకు బదులు గొప్పలా?

**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**బీఆర్ఎస్ శాసనసభ్యులు పద్దులపై చర్చను పక్కనపెట్టి, గత పదేళ్ల కేసీఆర్ ప్రభుత్వ పాలన గురించి గొప్పలు చెప్పుకోవడమే లక్ష్యంగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క చురకలంటించారు.. ప్రజా సమస్యలపై చర్చించాల్సింది పోయి గత ప్రభుత్వం గొప్పలు చేసిందని చెప్పడానికి ప్రాధాన్యం ఇవ్వడం సిగ్గుచేటన్నారు. అసెంబ్లీలో మహిళా శిశు సంక్షేమం పంచాయతీరాజ్ పద్దులపై జరుగుతున్న చర్చ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడారు. పెళ్లయి బిడ్డ సంకలోకి వచ్చినా కల్యాణ లక్ష్మి చెక్కు అందలేదు' అని ఎమ్మెల్యే సునీత చేసిన వ్యాఖ్యలు వాస్తవమైతే, ఆ ఆలస్యానికి గల కారణాలను ప్రభుత్వం ఖచ్చితంగా పరిశీలిస్తుందన్నారు. సాధారణంగా కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ప్రభుత్వం వైపు నుంచి ఎలాంటి జాప్యం జరగడం లేదు. ఒకవేళ ఎక్కడైనా ఆలస్యం జరిగితే అది ఎమ్మెల్యే సంతకం లేకపోవడం వల్లో, దరఖాస్తు చేయడంలో జాప్యం వల్లో లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లో జరిగి ఉండవచ్చు. దీనిపై పూర్తి వివరాలను సభ ముందు ఉంచుతాం అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకాన్ని ప్రజలకు నీళ్లు ఇవ్వడం కోసం తెచ్చిందా? లేక పైపుల కంపెనీల ప్రయోజనం కోసం తెచ్చిందా అని అన్నారు. ఈ పథకం కోసం దాదాపు రూ. 40 వేల కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసి, లక్షా 23 వేల కిలోమీటర్ల మేర పైపులు వేశామని లెక్కలు చెప్పారు. కానీ ఎక్కడో దూరం నుంచి నీళ్లు తెచ్చి, ఫిల్టర్ చేసి పంపిణీ చేసే విధానం క్షేత్రస్థాయిలో ఎక్కడా సక్రమంగా అమలు కాలేదన్నారు. తెలంగాణలోని ఏ జిల్లాలో కూడా మిషన్ భగీరథ సక్రమంగా పనిచేయడం లేదు. ఎక్కడ చూసినా పైపుల లీకేజీలు, పగిలిన పైపులతో నీరు వృథా అవుతోంది కానీ ప్రజలకు మాత్రం అందడం లేదన్నారు. ఖమ్మం జిల్లా కొణిజర్ల నుంచి ఎర్రుపాలెం వరకు వేసిన పైప్‌లైన్ ద్వారా సరిగ్గా నీరు అందిన పరిస్థితి లేదు. మిషన్ భగీరథ పనితీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిద్ధమైతే ఒక కమిటీ వేద్దాం. ఊరూరా తిరిగి నీటి పంపిణీ ఎలా జరుగుతుందో, క్షేత్రస్థాయి వాస్తవాలు ఏంటో ప్రత్యక్షంగా పరిశీలిద్దాం అన్నారు. ప్రతిపక్ష నేతలు సభను, ముఖ్యమంత్రిని మరియు మంత్రులను గౌరవించి మాట్లాడాలి. సభా మర్యాదలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించడం అవసరం అని గుర్తు చేశారు.

# ఏప్రిల్ 2నుంచి 5 మండలాల్లో ఇంటిగ్రేటెడ్ భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో రెవెన్యూ, సర్వే, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , ఎన్ఐసి అధికారులతో మంత్రి సమీక్షించారు. మంత్రిగారు మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆలోచన మేరకు తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా భూపరిపాలన సేవలను మరింత వేగవంతంగా అందించడానికి రెవెన్యూ. స్టాంప్స్/ రిజిస్ట్రేషన్ , సర్వే విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ భూభారతి పోర్టల్‌ను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి భూలావాదేవీ వివరాలు కనిపించేలా పారదర్శకంగా ఈ పోర్టల్‌ను రూపొందిం చినట్లు వెల్లడించారు. ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ను నారాయణపేట జిల్లా కొస్గి, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలాల్లో వచ్చేనెల 2వ తేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ పైలట్ మండలాల్లో మెరిట్- డీమెరిట్ లను క్షుణ్ణంగా పరిశీలించి వాటికి అవసరమైన మార్పులు చేర్పులు చేసి రెండవ దశలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేస్తామని తెలిపారు.తద్వారా రాష్ట్రంలో భూవి వాదాలకు పరిష్కారం లభిస్తుంద న్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే నెంబరుకు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని తెలిపారు. ఇప్పటికే ప్రయోగాత్మకంగా నక్షాలేని ఐదు గ్రామాల్లో రీసర్వే నిర్వహించి భూధార్ నెంబర్‌ను కేటాయించడం జరిగిందన్నారు. ఈ పోర్టల్‌లో ప్రధానంగా సమా చారం సేవలు, సర్వే సేవలు, కరెక్షన్ సేవలు, అప్పీల్ సేవలు, రిజిస్ట్రేషన్ సేవల తోపాటు సిటిజన్ డాష్ బోర్డు సేవలకు సంబంధించి మైల్యాండ్ పోర్ట్‌ఫోలియో, నాలా ఆర్డర్స్, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ వివరాలు, ఫీడ్‌బ్యాక్, సం బంధిత అధికా రుల వివరాలు, ఆర్వోఆర్, భూధార్ నెంబర్, దరఖాస్తు వివరాలు, మ్యుటేషన్, ఈసీ, మార్కెట్ విలువ, విలేజ్ మ్యాప్, ప్రతి సర్వేనెంబర్‌కు మ్యాప్, ఆర్వోఆర్, గ్రామాల నక్షా, పాస్ బుక్ కరెక్షన్, వంటి పూర్తి సమాచారం, సేవలు లభించేలా మూడు విభాగాలను అనుసంధానం చేస్తూ భూభారతి పోర్టల్ ను పూర్తి స్దాయిలో ప్రజలకు చేరువ చేయబోతున్నామని తెలిపారు. రిజిస్ట్రేషన్, ఇతర భూసేవలకు సంబంధించి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి ఆ పక్రియ పూర్తయ్యేవరకు ప్రతి స్టేజ్ లో దాని వివరాలను తెలియజేస్తూ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఖాతాదారునికి సమాచారం కూడా అందుతుందన్నారు.

# లోక్‌భవన్‌లో మహాస్టమి వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)




చైత్ర నవరాత్రి మహాష్టమి ఫలహార వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తన సతీమణి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. గత 35 సంవత్సరాలుగా తాను ఈ వేడుకల్లో భాగస్వామ్యం అవుతున్నానని, తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించిన తాను, ఈ పవిత్ర వేడుకను తొలిసారిగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లోనూ ఈ వేడుకలు తెలంగాణాలో కొనసాగాలని గవర్నర్ ఆకాంక్షించారు. అమ్మవారి శక్తి స్వరూపమైన దుర్గాదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తూ, మనలోని అజ్ఞానం, అహంకారం, దుర్గుణాలను తొలగించుకోవాలని సూచించారు. ఫలహార దీక్ష కేవలం ఆహార నియమం మాత్రమే కాకుండా, మనస్సు, శరీరం, ఆత్మలను శుద్ధి చేసే ఆధ్యాత్మిక పవిత్ర సాధనమని గవర్నర్ పేర్కొన్నారు. ఈ ఆచారాలు నియమశీలత, సహనం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సమాజంలో శాంతి, సోదరభావం పెంపొందించేందుకు అందరూ కృషి చేయాలని గవర్నర్ పిలుపునిచ్చారు. పరస్పర గౌరవం, సహకారం ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని సూచించారు. చివరిగా, మహాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం కలగాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నట్లు గవర్నర్ తెలిపారు. వేడుకలలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు,మాజీ గవర్నర్ దత్తాత్రేయ, బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, మల్క కొమురయ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం. దాన కిషోర్,అదనపు డీజీపీ మహేష్ భగవత్,జిల్లా కలెక్టర్ హరి చందన, రాజ్ భవన్ సీనియర్ అధికారులు, ఇతర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్‌కు మరోమారు ట్రంప్ వార్నింగ్

**వాషింగ్టన్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. ఒప్పందం విషయంలో మరీ ఆలస్యం చేస్తే పరిస్థితులు తీవ్రంగా మారిపోతాయని హెచ్చరించారు. అమెరికాతో ఒప్పందం కోసం ఒకవైపు ప్రయత్నిస్తూనే, బయటకు మరోలా మాట్లాడుతోందని ఇరాన్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరీ ఆలస్యం కాకముందే సీరియస్‌గా వ్యవహరించడం మంచిదని హితవు పలికారు.'ఇరాన్ మిలిటరీ పూర్తిగా నాశనమైంది. తిరిగి పుంజుకునే అవకాశం లేదు. దీంతో వారు ఒక ఒప్పందం కోసం మమ్మల్ని వేడుకుంటున్నారు. మరోవైపు మా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని చెబుతున్నారు. వారు చాలా తప్పు చేస్తున్నారు. మరీ ఆలస్యం కాకముందే వారు ఒక నిర్ణయం తీసుకుంటే మంచిది. ఆలస్యమైతే వెనక్కి తిరిగి చూసే ప్రసక్తే లేదు. పరిస్థితులు తీవ్రంగా ఉంటాయి' అని తన సోషల్ మీడియా వేదిక ట్రూత్ ద్వారా హెచ్చరించారు. అమెరికాతో చర్చల పట్ల ఇరాన్ భిన్నంగా ప్రకటనలు చేస్తోంది. ఘర్షణలు ముగించేందుకు చర్చలు జరిపే ఉద్దేశం ఉద్దేశం తమకు లేదని, అమెరికా ప్రతిపాదనలను పరిశీలిస్తున్నామని ఇరాన్ విదేశాంగ మంత్రి వ్యాఖ్యానించారు. అమెరికాతో చర్చలు జరుగుతున్న సమయంలో పశ్చిమాసియా దేశాలపై ఇరాన్ దాడులకు పాల్పడుతోంది.

# నేడు శ్రీరామనవమి వేడుక

(మొదటి పేజీ తరువాయి)

ఈ మార్గంలో వాహనాలకు అనుమతి ఉండదు. శోభాయాత్ర సమయంలో ట్రాఫిక్‌ను ఇతర మార్గాల్లోకి మళ్లించనున్నారు. సీతారాంబాగ్, బోయిగూడ కమాన్ నుంచి మల్లేపల్లి ఎక్స్ రోడ్స్ వైపు ట్రాఫిక్ మళ్లించనున్నారు. మంగళ్‌హాట్, గాంధీ విగ్రహం, పురానాపూల్, జుమేరాత్ బజార్ నుంచి వచ్చే వాహనాలను టక్కర్‌వాడీ జంక్షన్ వైపు డైవర్ట్ చేయనున్నారు. ఎంజే బ్రిడ్జ్, బేగంబజార్, అఫ్జల్‌గంజ్, సిటీ కాలేజీ వైపు వెళ్లే వాహనాలను జుమేరాత్ బజార్ మీదుగా మళ్లించనున్నారు. అబిడ్స్ జీపీఓ, సుల్తాన్ బజార్, కోఠి, అబిడ్స్ ప్రధాన రోడ్ల వద్ద ట్రాఫిక్‌ను నిలిపివేయనున్నారు. బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లోనూ ట్రాఫిక్ రద్దీగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో అందుకు అనుగుణంగా చర్యలు తీసుకునేందుకు హైదరాబాద్ పోలీసులు సిద్ధమవుతున్నారు. సీతారాంబాగ్ టెంపుల్ నుంచి సుల్తాన్‌బజార్ వరకు జరిగే ఈ శోభాయాత్ర మార్గంలో వాహనాలకు మళ్లింపులు అమలు చేస్తారు. ప్రత్యేకంగా బేగంబజార్, అఫ్జల్‌గంజ్, ఎంజే మార్కెట్, కోఠి, కాచిగూడ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ ఉండే అవకాశం ఉంది. ప్రయాణికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలని, ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు సూచించారు. శ్రీరామనవమి శోభాయాత్రను అత్యంత వైభవంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సర్వం సిద్ధమయ్యారు. 2010లో ప్రారంభమైన ఈ యాత్ర అతి తక్కువ కాలంలోనే దేశవ్యాప్త గుర్తింపు పొందిందని, సీతారాం బాగ్ నుంచి హనుమాన్ వ్యాయామశాల వరకు సాగే ఈ వేడుకను భక్తులు క్రమశిక్షణతో జరుపుకోవాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ కోరారు.

# కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటి ఫండ్స్ పెరగాలి

(మొదటి పేజీ తరువాయి)

మరిన్ని తెలంగాణలో ఖర్చు పెట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో సీఎస్ ఆర్ ఫండ్స్ ఎక్కువ ఖర్చు చేసిన వారిని గుర్తించి ప్రభుత్వం తరపున సత్కరించాలన్నారు. సీఎస్ ఆర్ ఫండ్స్ కోసం వెబ్సైట్ ఏర్పాటు చేయాలి..సీఎస్ఆర్ ఫండ్స్ ను పర్యవేక్షించడానికి ఒక ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి..ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ ఫండ్స్ కోసం అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న సంస్థలు కనీసం 50 శాతం సీఎస్ఆర్ ఫండ్స్ కచ్చితం గా ఇక్కడే ఖర్చు పెట్టాలని, సీఎస్ఆర్ ఫండ్స్ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,స్పెషల్ సీఎస్ సబ్యసాచి ఘోష్,సిఎంఓ ముఖ్యకార్యదర్శి శేషాద్రి,సిఎంఓప్రత్యేక కార్యదర్శి, సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్ ,ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# గత ప్రభుత్వం బకాయిలు కడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.52 కోట్లు ఖర్చు చేస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నెలకి రూ.89 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. ఆరోగ్య శ్రీ ఇవ్వకపోవడం వల్ల చికిత్స చేయట్లేదు అనేది అపోహ మాత్రమే అన్నారు. ఇన్ని ఇబ్బందుల్లో కూడా ఆరోగ్య శ్రీ పథకాన్ని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. విద్యా, వైద్యం విషయంలో కోతలు ఉండవని సీఎం రేవంత్ మరోసారి తేల్చి చెప్పారు. కోతలు పెట్టాల్సి వస్తే వేరే కోతలు పెడతామని అన్నారు. టీచింగ్ కాలేజీల నిర్వహణ గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని, ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకు వస్తున్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.విద్య, పేదల వైద్యం తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యాంశాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వైద్యానికి నిధులు కేటాయించి రాష్ట్రాన్ని రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో రూ.2,046 కోట్ల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశామని చెప్పారు. గతంలో ఈ చెక్కుల విషయంలో అవినీతి జరిగిందన్నారు. 27 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేదల వైద్యం కోసం రూ.4,500 కోట్లు చెల్లించామన్నారు. టీచింగ్ కాలేజీలకు రోగులు వెళ్లడం లేదని సీఎం అన్నారు. ఈ కాలేజీల నిర్వహణను గ్రూప్-1 అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. ప్రతి కుటుంబానికి జీవిత బీమా అందించేందుకు కొత్త పథకం తీసుకొచ్చామని వివరించారు. గోషామహల్‌లో 30 ఎకరాల్లో రూ.3వేల కోట్లతో ఉస్మానియా ఆస్పత్రి నిర్మిస్తున్నామన్నారు. ఆ పనులు వేగంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నామని వివరించారు.

# కడియం , సంజయ్‌లపై విచారణ

**హైదరాబాద్,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**పార్టీ మారలేదని పేర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, సంజయ్‌ల వ్యవహారంపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ కేసులో ఇద్దరు ఎమ్మెల్యేలతో పాటు అసెంబ్లీ స్పీకర్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. ఇటీవల కడియం శ్రీహరి, సంజయ్ పార్టీ మారలేదని అసెంబ్లీ స్పీకర్ తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే.అయితే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు జగదీశ్వర్ రెడ్డి, కెపి వివేకానంద స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు. కడియం శ్రీహరి, సంజయ్‌లకు కౌంటర్ దాఖలు చేయాలని కోర్టు ఆదేశించింది. ఇప్పటికే ఈ వ్యవహారం రాజకీయంగా చర్చనీయాంశంగా మారగా, కోర్టు విచారణపై అన్ని వర్గాల్లో ఆసక్తి నెలకొంది. తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేసింది.

# ఆరోగ్యశ్రీపై అబద్దాలు చెప్పే ప్రయత్నం

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మైకులు కట్‌చేసి తాము చెప్పాలనుకున్న వాస్తవాలను సభ దృష్టికి తీసుకురాకుండా ప్రభుత్వం అడ్డుపడు తోందన్నారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఆరోగ్యశ్రీ ఖర్చుల పెంపుపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోంది. 2014 జూన్ 2 నాటికి ఆరోగ్యశ్రీ కోసం నెలకు రూ.32 కోట్లు ఖర్చయ్యేవి. 2023 నాటికి ఇది రూ.68 కోట్లకు చేరుకుంది. కానీ.. ప్రభుత్వం రూ.89 కోట్లు ఖర్చు చేస్తున్నామని చెబుతోంది. జనాభా పెరుగుదల, వైద్య ఖర్చుల పెరుగుదల దృష్ట్యా ఈ పెంపు సహజం, ఇందులో కాంగ్రెస్ కొత్తగా సాధించిన ఘనతేమీ లేదు. కాంగ్రెస్ వచ్చిన తర్వాతే ఆరోగ్యశ్రీ ఖర్చులు బాగా పెరిగిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసి, పనులు చేపట్టిన ఆసుపత్రుల నిర్మాణానికి ప్రస్తుత ప్రభుత్వం జాప్యం చేస్తోంది. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి ఉంటే ఆ ఆస్పత్రులన్నీ పూర్తై ప్రజలకు మెరుగైన సేవలు అందేవి. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు మరింత అండగా నిలవాలనే ఉద్దేశంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్సైజ్ అదాయంలో వాటాను పెంచి నిధులను సమకూర్చింది' అని అన్నారు.

# మినరల్ వాటర్ మోజు మానండి.. మిషన్ భగీరథ నీటినే వినియోగించండి: మంత్రి సీతక్క





మినరల్ వాటర్‌కి మిషన్ భగీరథ వాటర్‌కి తేడా చూపిస్తున్న అధికారులు

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న కీలక పథకాలలో "మిషన్ భగీరథ" ఒకటని మంత్రి సీతక్క స్పష్టంచేశారు. ఇటీవల హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం తిరుమలగిరి గ్రామంలో నిర్వహించిన అంతర్జాతీయ జల దినోత్సవం కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఖరీదైన మినరల్ వాటర్‌పై ఆధారపడటం వల్ల ప్రజలు అనవసరంగా డబ్బు ఖర్చు చేయడమే కాకుండా, ఆరోగ్యపరమైన సమస్యలను కూడా ఆహ్వానిస్తున్నారని హెచ్చరించారు.ప్రస్తుతం మార్కెట్‌లో లభిస్తున్న మినరల్ వాటర్ నాణ్యతపై అనేక అనుమానాలు ఉన్నాయని, చాలా చోట్ల సరైన ప్రమాణాలు పాటించకుండా నీటిని శుద్ధి చేసి విక్రయిస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి నీటిని తాగడం వల్ల శరీరానికి అవసరమైన ఖనిజాలు తగ్గిపోవడమే కాకుండా, దీర్ఘకాలికంగా ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశముందని తెలిపారు.ఇదిలా ఉంటే, రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయంతో ప్రతి ఇంటికీ శుద్ధమైన తాగునీటిని అందించేందుకు "మిషన్ భగీరథ" పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తోందని ఆమె గుర్తుచేశారు. ఈ పథకం ద్వారా సరఫరా అవుతున్న నీరు శాస్త్రీయంగా శుద్ధి చేయబడినదిగా, ఆరోగ్యానికి హానికరం కానిదిగా ఉందని స్పష్టం చేశారు. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి నాణ్యమైన తాగునీరు అందించడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని, అందుకోసం సరైన నీటిని వినియోగించడం అత్యంత ముఖ్యమని మంత్రి సీతక్క సూచించారు. ఖరీదైన మినరల్ వాటర్ కొనుగోలు చేయడం వల్ల ఆరోగ్యం కాపాడబడుతుందని భావించడం పొరపాటని, ప్రభుత్వం అందిస్తున్న మిషన్ భగీరథ నీటినే వినియోగించడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అన్నారు.అదేవిధంగా, ప్లాస్టిక్ బాటిళ్ల వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాన్ని కూడా ప్రజలు గుర్తించాలని మంత్రి సూచించారు. మినరల్ వాటర్ బాటిళ్ల వినియోగం తగ్గిస్తే, పర్యావరణ పరిరక్షణకు కూడా సహకరించినట్లవుతుందని తెలిపారు. మొత్తంగా, ప్రజలు అవగాహనతో వ్యవహరించి, ప్రభుత్వంపై విశ్వాసం ఉంచి మిషన్ భగీరథ నీటిని వినియోగించాలని మంత్రి సీతక్క పిలుపునిచ్చారు. ఆరోగ్యకరమైన సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆమె ఆకాంక్షించారు.

# 16వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికకు కసరత్తు

- కార్యకర్తల అభిప్రాయ సేకరణ
- ముఖ్య అతిథులుగా ఓడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం



**వరంగల్, మార్చి 26 (పీసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ నగరంలోని 16వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా నూతన అధ్యక్షుని ఎంపిక కోసం కార్యకర్తల సమావేశం ఉత్సాహంగా నిర్వహించారు. 16వ డివిజన్ అధ్యక్షులు దుబ్బాక సంతోష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఓడిసిఎంఎస్ మాజీ వైస్ చైర్మన్ గోల్కొండ సదానందం, పరకాల మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్ష పదవికి సంబంధించి కార్యకర్తల నుంచి అభిప్రాయాలను సేకరించారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించే, కార్యకర్తలకు అండగా ఉండే నాయకత్వాన్ని ఎన్నుకోవాలని ఈ సందర్భంగా ముఖ్య అతిథులు సూచించారు. రాబోయే ఎన్నికలు, పార్టీ బలోపేతంపై చర్చ, ప్రతి కార్యకర్త అభిప్రాయానికి విలువనిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా అధ్యక్షుని ఎంపిక. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపు. ఈ కార్యక్రమంలో డివిజన్ ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# బీసీల సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ కమిషన్‌కు పులి శ్రీనివాస్ గౌడ్ వినతి
- రూ. 30 వేల కోట్ల బడ్జెట్, ప్రత్యేక రక్షణ చట్టం కావాలి: సంక్షేమ సంఘం డిమాండ్



**హనుమకొండ మార్చి 26 (పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి కోసం ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం హన్మకొండలోని ఎన్పీడీసీఎల్ గెస్ట్ హౌస్ లో పర్యటిస్తున్న బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యుల బృందాన్ని కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్ర జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలు నేటికీ కనీస సౌకర్యాలకు దూరంగా ఉంటూ వివక్షకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఈ క్రింది అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు: ర్యాంకులతో సంబంధం లేకుండా బీసీ విద్యార్థులందరికీ పూర్తి ఫీజు రీయంబర్స్మెంట్ చెల్లించాలి. అత్యంత వెనుకబడిన సంచార జాతుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి, తగిన బడ్జెట్ కేటాయించాలి. రిజర్వేషన్లు, బడ్జెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని, వార్షిక బడ్జెట్‌లో కనీసం 30,000 కోట్లు కేటాయిం చాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీలపై దాడులను అరికట్టేందుకు 'బీసీ రక్షణ చట్టం' తీసుకురా వాలని, ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించా లని ఆయన డిమాండ్ చేశారు. వినతిపత్రం అందుకున్న కమిషన్ చైర్మన్ నిరంజన్ సానుకూలంగా స్పందిస్తూ, ఈ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్, బీసీ జాక్ చైర్మన్ తిరునహరి శేషు, ధారబోయిన సతీష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కాకతీయ కళాశాల రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో "మరియపురం ఆదర్శ గ్రామ పంచాయతీ "క్షేత్ర పర్యటన "







**హనుమకొండ : మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాకతీయ కళాశాల కు చెందిన రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గీసుకొండ మండలం, వరంగల్ జిల్లా లోని"మరియపురం " ఆదర్శ గ్రామపంచాయతీ ని విద్యార్థులు సందర్శించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ గారు అర్పిత తిరుమల రెడ్డి గారు, ఉప సర్పంచ్ బిట్ల శివ ప్రసాద్,మరియు గ్రామ అభవృద్ధి సభ్యుడు తరుమల్ రెడ్డి దిలీప్ గారు,వార్డు మెంబెర్ దశరద్ గారు విద్యార్థులతో తమ గ్రామ పంచాయతీ ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎదగడానికి ప్రజల సహకారం తో ఎలా కృషి చేస్తున్నారో వివరించారు. సర్పంచ్ గారు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్మల్ గ్రామ పురస్కార్ తో సహా పచ్చదనం, పరిశుభ్రత,ప్లాస్టిక్ రహిత వాతావరణశీ, మంచినీటి సౌకర్యం, మొదలగు అంశాలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి అవార్డులు తమ గ్రామం సాధించింది అన్నారు. దిలీప్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం తమ గ్రామ పంచాయతీ లక్ష్యం "ప్రపంచ స్థాయి" " గ్లోబల్ విలేజ్ " ( ప్రపంచ గ్రామం ") గా ఉన్నతి సాధించడమని అందుకొరకు మరియపురం అభివృద్ధికి ప్రపంచ స్థాయిలో స్థిరపడ్డ విద్యావంతులతో కలిసి పనిచేస్తున్నామని అన్నారు. ఉపసర్పంచ్ బిట్ల శివ ప్రసాద్ గారు, వార్డు సభ్యుడు దశరద్ గారు మాట్లాడుతూ ప్రజల సహకారం తో తమ గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నామన్నారు. రాజనీతి శాస్త్ర విభాగ అధిపతి ఐతీ. బి. కవిత గారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వికెంద్ర కరణ లో భాగంగా గ్రామపంచాయతీ మరియు గ్రామ సభ, సర్పంచ్ పదవి చాలా కీలకమైనవి అని విద్యార్థులు ప్రజా పాలనలో అవగాహన కలిగి ఉండాలి అన్నారు.రాజనీతి శాస్త్రం విభాగానికి చెందిన డా. బి. కవిత,ప్రొఫెసర్ శ్రీదేవి గారు, రవికుమార్, రాజేందర్ గారు మరియపురం గ్రామపంచాయతీ పనితీరును అభినందించారు. విద్యార్థులు గ్రామ ప్రజలతో వారి గ్రామం గురుంచి, అభి వృద్ధి పధకాల అమలు గురించి సర్వే నిర్వహించడం జరిగింది.

# పీహెచ్‌డీ సాధించిన డా. ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్‌ను ఆంగ్ల విభాగం సత్కరించింది







**వరంగల్: మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ లోని కాకతీయ విశ్వవిద్యాలయం నుండి ఆంగ్లంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్‌డీ) పట్టాను విజయవంతంగా పొందిన, ఆంగ్ల అసిస్టెంట్ ప్రొఫెసర్ అయిన డా. ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్‌నుఆయన సాధించిన అత్యుత్తమ విద్యావిజయానికి గుర్తుగా, కాకతీయ విశ్వవిద్యాలయంలోని ఆంగ్ల విభాగం ఒక హృద్యమైన కార్యక్రమంలో ఘనంగా సత్కరించింది.ఈ కార్యక్రమంలో ఆంగ్ల విభాగ అధిపతి ప్రొఫెసర్ ఎ. శ్రీనాథ్‌తో పాటు అధ్యాపక బృంద సభ్యులు డా. టి.ఎస్. ప్రవీణ్ కుమార్ (అసోసియేట్ ప్రొఫెసర్), డా. పి. దినకర్ (అసోసియేట్ ప్రొఫెసర్), డాక్టర్ ఇ రాంభాస్కర్ రాజు, (అసోసియేట్ ప్రొఫెసర్), డా. బి. శ్రీనివాస్ (అసోసియేట్ ప్రొఫెసర్), శ్రీ పి. జయకర్, (అసిస్టెంట్ ప్రొఫెసర్), శ్రీమతి కిరణ్మయి (అసిస్టెంట్ ప్రొఫెసర్), మరియు డా. జి. రాజేష్ (అసిస్టెంట్ ప్రొఫెసర్), డాక్టర్ శ్రీకాంత్‌ను అభినందించడానికి మరియు అతని విజయం పట్ల తమ ఆనందాన్ని వ్యక్తం చేయడానికి సమావేశమయ్యారు.పరిశోధన మరియు బోధనలో రాణించడం కొనసాగించాలని, మరియు తన విద్యా ప్రస్థానంలో మరెన్నో మైలురాళ్లను సాధించాలని ప్రోత్సహిస్తూ, ఆ బృందం అతని భవిష్యత్తుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపింది.అనంతరం డాక్టర్ ఎన్. రమేష్ చంద్ర శ్రీకాంత్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్; వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డి. రాజశేఖర్; వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి కె. రాజనీలత; హెచ్‌ఓడి ప్రొఫెసర్ ఎ. శ్రీనాథ్; మరియు గౌరవనీయ అధ్యాపక బృంద సభ్యులందరికీ వారి ఉదారమైన మద్దతు, శుభాకాంక్షలు మరియు ప్రోత్సాహానికి తన ప్రగాఢ కృతజ్ఞతలు మరియు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.డాక్టర్ శ్రీకాంత్ సాధించిన ఈ విజయం, ఉన్నత విద్య మరియు పరిశోధనలలో రాణించడానికి విద్యార్థులను మరియు తోటి అధ్యాపక బృంద సభ్యులను ప్రేరేపిస్తుందని విభాగం విశ్వసిస్తోంది.జారీ చేసినవారుఆంగ్ల విభాగం కాకతీయ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాల, హనుమకొండ

# అసెంబ్లీలో సత్తుపల్లి ఆస్పత్రుల సమస్యలు

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



**కల్లూరు, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ 2026 బిల్లు ప్రవేశపెట్టిన సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన నియోజకవర్గంలోని ఆస్పత్రుల సమస్యలను స్పష్టంగా ప్రస్తావించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిల్లు ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లుతో వైద్య విధాన పరిషత్ డైరెక్టరేట్ మధ్య సమన్వయం పెరిగి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.అయితే, సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్న మూడు సీహెచ్‌సీల్లో కొత్త భవనాలు సిద్ధంగా ఉన్నప్పటికీ అవసరమైన మౌలిక వసతులు, స్పెషలిస్ట్ డాక్టర్ల కొరత తీవ్రంగా ఉందని పేర్కొన్నారు. 100 పడకలు, 50 పడకలు, 30 పడకల ఆస్పత్రులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నా, సిబ్బంది లేమి వల్ల ప్రారంభించలేని పరిస్థితి నెలకొన్నదని వివరించారు.ప్రత్యేకంగా కల్లూరు సీహెచ్‌సీలో క్యాడర్ స్ట్రెంత్ లేకపోవడం వల్ల ప్రస్తుతం ఉన్న డాక్టర్లు కూడా కాంట్రాక్ట్ లేదా ఇతర ఆస్పత్రుల నుండి డెప్యుటేషన్ మీద తీసుకొచ్చుకోవాల్సి వస్తోందని చెప్పారు. అదనంగా, 100 పడకల ఆస్పత్రికి సీటీ స్కాన్, ఎంఆర్ఐ వంటి ఆధునిక పరికరాలు మంజూరు చేయాలని కోరారు. అలాగే గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే డాక్టర్లకు ప్రత్యేక ఇన్సెంటివ్స్ పెంచితే వారు అక్కడే సేవలు అందించేలా ప్రోత్సాహం కలుగుతుందని సూచించారు.మంత్రి తక్షణమే చర్యలు తీసుకుని క్యాడర్ స్ట్రెంత్ పెంచాలని, అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అసెంబ్లీ ద్వారా విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి: ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి



**సత్తుపల్లి,మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత ప్రమాణలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని సత్తుపల్లి ఇన్స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ నిర్వహిస్తున్న మూడోవ విడత అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని ఏసీపీ వసుంధర యాదవ్ పర్యవేక్షణలో గురువారం సత్తుపల్లి పట్టణంలోని తాళ్ళమాడ గ్రామంలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అతివేగం, మద్యం మత్తు, ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనతో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీంతో రహదారులు నెత్తురోడుతుండగా విలువైన ప్రాణాలు కోల్పోయి, బాధిత కుటుంబాల్లో విషాదం అలుముకుంటోందని అన్నారు. పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, కాబట్టి తమవంతు భాద్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం: వైరా ఏసీపీ సారంగపాణి

**తల్లాడ, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, కంటి చూపు బాగుంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతారని వైరా ఏసీపీ సారంగపాణి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా కొనసాగుతున్న అరైవ్ అలైవ్ మూడోవ విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా.. వైరా ఏసీపీ పర్యవేక్షణలో తల్లాడ హైవే లో వెళ్తున్న భారీ వాహనాల డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడంతో పాటు ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో తల్లాడ పోలీస్ స్టేషన్లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో, లారీ, ట్రాక్టర్, కారు డ్రైవర్లకు రోడ్డు భద్రతలో పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు.





ఈ శిబిరం ద్వారా 110 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు ఇచ్చారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా ఇన్స్పెక్టర్ వెంకటప్రసాద్, ఎస్సై వెంకటకృష్ణ లు పాల్గొన్నారు.

# నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించాలి

- కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తి చేయాలి
- నిండు అసెంబ్లీలో చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**గంగాధర మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లాచొప్పదండి నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసెంబ్లీలో మాట్లాడారు. ఉత్తర తెలంగాణలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయం లో నీటి సమస్య ఉందని. సమస్యను పరిష్కరించడానికి కొండగట్టు లిఫ్ట్ ఇరిగేషన్ ను పూర్తిచేయాలని కోరారు. లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయితే కొండగట్టు తో పాటు, పక్కనే ఉన్న జేఎన్టీయూ కళాశాల తో పాటు పలు గ్రామాలకు త్రాగునీటికి ఇబ్బంది ఉండదని సభ దృష్టికి తీసుకువచ్చారు. చొప్పదండి నియోజకవర్గం తో పాటు, వేములవాడ నియోజకవర్గానికి సాగునీరు అందించే నారాయణపూర్ రిజర్వాయర్ నీటితో నింపిన క్రమంలో కట్ట కింద ఉన్న గ్రామస్తులు నిత్యం పాములు, తేళ్లు, విష కీటకాలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. కట్ట ఎత్తు పెంచడంతోపాటు, నారాయణపూర్ గ్రామాన్ని ముంపు గ్రామంగా ప్రకటించి పరిహారం అందజేయాలని, నారాయణపూర్ కుడి కాలువను పూర్తిచేయాలని కోరారు. రామడుగు మండలంలోని మోతే రంగసాయిపల్లి, రుద్రారం గ్రామాల రోడ్డు పూర్తిగా దెబ్బతిందని. రోడ్డు మరమ్మతుకు నిధులు మంజూరు చేయాలని కోరారు.

# వరద కాలువలో గోదారమ్మ పరవళ్ళు

**రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంపు హౌస్ నుండి వరద కాలువకు నీటిని విడుదల చేసిన అధికారులు**

**గంగాధర మండలం కొండన్నపల్లి వద్ద వరద కాలువలో పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు**

**గంగాధర మార్చి 26(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం లో రైతులు సాగుచేసిన పంటలు ఎండిపోకుండా చివరి మడి వరకు సాగునీరు అందించి కాపాడుకుంటామని తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. రెండు రోజుల క్రితం రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసి వరద కాలువకు నీటిని విడుదల చేయాలని ఎమ్మెల్యే



మేడిపల్లి సత్యం కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి వరద కాలువకు నీటిని విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం రామడుగు మండలం లక్ష్మీపూర్ గాయత్రి పంప్ హౌస్ నుండి అధికారులు వరద కాలువకు నీటిని విడుదల చేశారు. పొట్ట దశలో ఉన్న పంటలను కాపాడడానికి గోదారమ్మ వరద కాలువలో పరవళ్ళు తొక్కింది. చొప్పదండి నియోజకవర్గం రైతులకు భరోసా కల్పిస్తూ వరద కాలువ నిండుగా ప్రవహించింది. దీంతో కొండన్నపల్లి కురిక్యాల గ్రామాల మధ్య వరద కాలువ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. వరద కాలువలో పసుపు, కుంకుమ, పువ్వులు చల్లి గోదారమ్మకు స్వాగతం పలికారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సకాలంలో వరద కాలువకు నీటిని విడుదల చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమాళ్ళ మనోహర్, సర్పంచ్లు సంఘం మండల అధ్యక్షుడు ముద్దం నగేష్, మాజి సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, సర్పంచులు రేండ్ల శ్రీనివాస్, రామిడి రాజిరెడ్డి,బీర్ల ఆనందం, పడాల భాగ్యలక్ష్మి రాజన్న, కాదరి హారిక కనకయ్య,గునుకొండ బాబు,లింగాల లింగయ్య, గుడి రజిని ప్రవీణ్ రెడ్డి, శ్రీనివాస్,దానే అనసూర్య ఒదేలు, లావణ్య తిరుపతి, బాబ లక్ష్మి మధు, కవిత మల్లేశం,దుబ్బాసి బుచ్చయ్య, మేర్గకొండయ్య,మ్యాకవినోద్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట : జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.



**ములుగు జిల్లా, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మహిళలు మరియు బాలికల రక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకం ద్వారా ములుగు జిల్లాలో "ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" పైలట్ ప్రాజెక్ట్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని తమ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భద్రతా ప్రమాణాలను పెంచడంపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు.ములుగు జిల్లాలోని మహిళలు, బాలికలు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన అవకాశాలను కలిగి ఉండేందుకు గాను పింక్ ఆటోస్ సౌకర్యాలను కల్పించడం, జన సమూహ కూడలిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు,వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలింత మహిళలు, వారి శిశువుల భద్రత, పరిరక్షణకై పని ప్రదేశాలలో ప్రత్యేక క్రెష్ సెంటర్ల ఏర్పాటు, డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి, జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలైన మేడారం, లక్నవరం, రామప్ప, బోగత, మల్లూరు & దేవాదుల మొదలైన పర్యాటక కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ అంశాలతో కూడిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉండగా వెంటనే ప్రతిపాదనలను చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, డి డబ్ల్యు ఓ ప్రేమలత, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, ఆర్టీవో శ్రీనివాస్, డి ఎం సి రమా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్‌షైన్ స్కూల్, పెగడపల్లిలో ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహణ






**విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుకు ఉండాలి: డిఈఓ శారద**

**ఆరోగ్యమే మహాభాగ్యం - సారయ్య గౌడ్ మాజీ ఎంపిపి శ్రీరాంపూర్**

**పౌష్టిక ఆహారంతోటే ఆరోగ్యం- సయ్యద్ నసీర్ కరస్పాండెంట్**

**పెగడపల్లి మార్చి 26 (పిసిడబ్ల్యూన్యూస్) :** విద్యార్థుల్లో మరియు తల్లిదండ్రుల్లో ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కల్పించేందుకు పెగడపల్లిలోని సన్‌షైన్ స్కూల్ ఆధ్వర్యంలో ఫుడ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి శారద హాజరయ్యారు. గౌరవ అతిథులుగా సారయ్య గౌడ్ (మాజీ ఎంపీపీ, శ్రీరాంపూర్), మహేష్ (మండల విద్య అధికారి), అరెల్లి రమేష్ (సర్పంచ్, పెగడపల్లి) పాల్గొన్నారు. అదనంగా ఆషనపల్లి సర్పంచ్ మోహన్, వార్డ్ సభ్యులు మరియు గ్రామ ప్రముఖులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల ప్రాంగణం వివిధ రకాల ఆరోగ్యకరమైన మరియు సంప్రదాయ ఆహార పదార్థాలతో నిండిపోయి ఉత్సవ వాతావరణాన్ని సృష్టించింది. విద్యార్థులు మరియు తల్లిదండ్రులు కలిసి తయారు చేసిన ఆహార పదార్థాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలకు సంతులిత ఆహారం, సంప్రదాయ ఆహారపు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.పాఠశాల ఆధ్వర్యంలో ఫైర్లెస్ కుకింగ్ ( మంట లేకుండా )పోటీలు కూడా నిర్వహించారు.విద్యార్థులు మరియు తల్లిదండ్రులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని, మంట ఉపయోగించకుండా వివిధ ఆరోగ్యకరమైన వంటకాలను తయారు చేశారు.విజేతలకు వారి ప్రతిభ, వినూత్నత మరియు ఆహార ప్రదర్శనను గుర్తించి బహుమతులు అందజేశారు.జిల్లా విద్యాధికారి శారద మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులను అభినందించారు. విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా, మంచి అలవాట్లు, క్రమశిక్షణ, బాధ్యత వంటి విలువలను కూడా నేర్పు తుందని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు.మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్ మాట్లా డుతూ జంక్ ఫుడ్ వల్ల పిల్లల్లో ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. విద్యార్థులు ఫాస్ట్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు .మండల విద్యాధికారి మహేష్ మాట్లాడుతూ పాఠశాలలు విద్యా ర్థుల చదువుతో పాటు వారి జీవన శైలిని కూడా తీర్చిదిద్దే బాధ్యత వహిస్తాయని అన్నారు. ఈ కార్యక్ర






మాన్ని నిర్వహించిన పాఠశాలను అభినందించారు. పాఠశాల నిర్వాహకుడు సయ్యద్ నసీర్ మాట్లాడుతూ ఫుడ్ ఫెస్టివల్ నిర్వహణ యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఆహారం పై అవగాహన కల్పించడమేనని తెలిపారు. ఆహారం దేవుని వరమని, దాన్ని గౌరవించాలని అన్నారు. భోజనం సమయంలో మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావం ఉంటు ందని తెలిపారు. తల్లిదండ్రులు పిల్లలకు ఆరోగ్య కరమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో ఆసు పత్రులపై ఖర్చు చేసే డబ్బును ఆరోగ్యంపై పెట్టుబడిగా పెట్టాలని సూచించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు గ్రామ ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా ముగిసింది. ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించడంలో ఈ ఫుడ్ ఫెస్టివల్ ముఖ్య పాత్ర పోషించింది.

# మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ యూత్ ఫెడరేషన్ సభ్యులు

**విశ్వకర్మ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలి- పలువురు వక్తలు**




కందోజు స్వాతిని సత్కరిస్తున్న స్రవంతి తదితరులు

**హైదరాబాద్ మార్చి26 (పిసిడబ్ల్యూ న్యూస్):** విశ్వకర్మ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు రాజకీయ రంగంలో కూడా ఒక విశిష్ట స్థానాన్ని సంపాదించాలని వారు పిలుపునిచ్చారు. నరేంద్ర నగర్ కమ్యూనిటీ హాల్ లో ఆల్ ఇండియా శ్రీ విరాట్ విశ్వకర్మ ఉమెన్ యూత్ ఫెడరేషన్( ఏఐవిఎఫ్) అంబర్ పేట డివిజన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిథులుగా మాజీ కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ సతీమణి స్రవంతి, సీనియర్ జర్నలిస్టు జూలూరు పుండరీ చారి, ఏఐవిఎఫ్ జాతీయ వ్యవస్థాపకులు జైన్ విశ్వకర్మ, జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు సురేష్ రెడ్డి తదితరులు పాల్గొని ప్రసంగించారు.మహిళా సాధి కారికతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రాజకీయంగా విశ్వకర్మ మహిళలు అభివృద్ధి సాధించాలని వచ్చే జిహెచ్ఎంసి ఎన్నికల్లో అంబర్ పేట నియోజకవర్గం లో ఒక్క డివిజన్లోనైనా పోటీ చేసి విజయం సాధించాలని వారు ఆకాంక్షించారు. విశ్వకర్మ మహిళలు చట్ట సభల్లో ప్రవేశించి విశ్వకర్మ ఖ్యాతిని నల దిశలో చాటి చెప్పాలని వారు కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు ఏఐవిఎఫ్ అంబర్ పేట డివిజన్ అధ్యక్షురాలు కం దోజు స్వాతిని శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ వింగ్ ప్రధాన కార్యదర్శి అరునాజి రోజా, ఉపాధ్యక్షురాలు కందోజు రేఖ,కంచి రాదా, సంయుక్త కార్యదర్శి భైరోజు స్రవంతి, సలహాదారులు తూపుకుల లక్ష్మీదేవి, సభ్యులు వి. రమాదేవి, బి.మాధవి, స్వప్న, వరలక్ష్మి, రజిని, వాణి, శ్రీలక్ష్మి, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రారంభమునకు నోచుకోని వైద్యశాల

**మండల స్థాయిలో ఆధునిక వైద్యం**

**30 పడకల ఆసుపత్రి ప్రజలకు వరం**

**గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన ఆరోగ్య సేవలు**

**అత్యాధునిక సదుపాయాలతో 30 పడకల ఆసుపత్రి**

**పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం**

**కల్లూరు, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేద ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని కల్లూరు కు 30 పడకల ఆసుపత్రినీ సుమారు 12 కోట్ల రూపాయలతో మంజూరు చేయడం జరిగింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ద్వారా సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులుగా పని చేసిన సండ్ర వెంకటవీరయ్య కృషితో ఈ ప్రాజెక్టు సాధ్యమైంది. ఆసుపత్రి నిర్మాణ పనులకు గత ప్రభుత్వంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ శాఖ మంత్రిగా పనిచేస్తున్న తన్నీర్ హరీష్ రావు శంకుస్థాపన కూడా చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విశేషమైనది. ప్రభుత్వం మారిన తర్వాత ప్రస్తుత శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణాన్ని కాంగ్రెస్ ప్రభుత్వ సహాయ సహకారాలతో పూర్తి చేసినారు. హాస్పిటల్ భవనము, ప్రాంగణము సుందరవనంగా తీర్చిదిద్దబడి ప్రారంభానికి సిద్ధమే రంగులతో రూపుదిద్దుకుంది. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అవసరమైన వైద్యులు, వైద్య పరికరాలను సమకూర్చి, త్వరితగతిన ప్రారంభించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. దీంతో పేదలకు సమీపంలోనే మెరుగైన వైద్య సేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.కల్లూరు మండల ప్రజలకు మేలు చేసే 30 పడకల ఆధునిక ఆసుపత్రి సిద్ధంగా ఉంది. గ్రామీణ, మండల స్థాయిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా 30 పడకల ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేయబడింది. ప్రభుత్వ మార్గదర్శకాలు, ప్రమాణాల ప్రకారం నిర్మించిన ఈ ఆసుపత్రి ప్రజలకు సమగ్ర వైద్య సేవలు అందించనుంది. ఈ ఆసుపత్రిలో అవుట్ పేషంట్ , ఇన్ పేషంట్ , ఎమర్జెన్సీ, లేబర్ రూమ్, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ఫార్మసీ, రేడియాలజీ వంటి అన్ని ముఖ్య విభాగాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. రోజుకు 100 నుండి 300 మంది వరకు రోగులను పరిశీలించే సామర్థ్యంతో ఈ కేంద్రం పనిచేయనుంది. నిపుణులైన వైద్యులతో సమగ్ర సేవలు ఆసుపత్రిలో జనరల్ ఫిజీషియన్, సర్జన్, గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్ వంటి నిపుణులైన వైద్యులతో పాటు అనస్థీషియా వైద్యుడు, మెడికల్ ఆఫీసర్లు సేవలు అందించనున్నారు. మొత్తం 8 మంది వైద్యులు హాస్పిటల్ కు నియమించబడనుండగా, 24 గంటల అత్యవసర సేవలు అందుబాటులో ఉంటాయి.సిబ్బంది, సమర్థవంతమైన ఆసుపత్రి నిర్వహణ కోసం నర్సులు, ఏఎన్ఎంలు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, వార్డ్ బాయ్స్, ఆయాలు, సెక్యూరిటీ సిబ్బంది వంటి మొత్తం సుమారు 30 నుంచి 40 మంది సిబ్బందిని నియమించే అవకాశం ఉంది. దీనివల్ల రోగులకు వేగవంతమైన నాణ్యమైన సేవలు అందే అవకాశం ఉంటుంది. అత్యాధునిక పరికరాలతో ఖచ్చితమైన నిర్ధారణతో ఆసుపత్రిలో రక్త పరీక్షలు, మూత్ర పరీక్షలు, బయోకెమిస్ట్రీ పరీక్షలు నిర్వహించేందుకు ఆధునిక ల్యాబ్ పరికరాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అలాగే ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్ సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. రోగుల అత్యవసర పరిస్థితుల్లో వెంటిలేటర్, డిఫిబ్రిలేటర్ వంటి పరికరాలు ఉపయోగించబడతాయనీ ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. ప్రసూతి సేవలు తల్లి, శిశు రక్షణ లేబర్ రూమ్‌లో సాధారణ ప్రసవాలతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సిజేరియన్ శస్త్రచికిత్సలు నిర్వహించే సదుపాయం ఉంది. తల్లి మరియు శిశువుల కోసం ప్రత్యేక సంరక్షణ ఏర్పాట్లు చేస్తారు. 24 గంటల అత్యవసర సేవలు ఆసుపత్రిలో ఎమర్జెన్సీ విభాగం 24 గంటలు పనిచేస్తుంది. ప్రమాదాలు, పోస్టుమార్టం, ఆకస్మిక అనారోగ్య సమస్యలకు తక్షణ చికిత్స అందించేందుకు అంబులెన్స్ సేవలు కూడా సిద్ధంగా ఉండేవిధంగా అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తాయి. మౌలిక వసతులు సమగ్ర ఏర్పాట్లు ఆసుపత్రిలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం జనరేటర్, తాగునీటి






సదుపాయం, బయోమెడికల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రజలకు వరంగా మారనున్న వైద్య కేంద్రం మండల పరిధిలోని ప్రజలు చిన్న చిన్న చికిత్సల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, ఈ 30 పడకల ఆసుపత్రి కీలక పాత్ర పోషించనుంది. ప్రాథమిక స్థాయి నుంచి అత్యవసర వైద్య సేవల వరకు ఒకే చోట అందుబాటులో ఉండటం ప్రజలకు ఎంతో ఉపశమనం కలిగించనుంది.కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఎటువంటి సేవలు అందుతాయి అన్న విషయం తెలుసుకుందాం.30 పడకల ఆసుపత్రి అనేది సాధారణంగా ప్రాథమిక ఏరియా స్థాయి ఆసుపత్రి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా పనిచేస్తుంది. ఇది గ్రామీణ లేదా మండల స్థాయిలో ముఖ్యమైన వైద్య సేవలు అందించే కేంద్రం. 30 పడకల ఆసుపత్రిలో ఉండాల్సిన విభాగాలు అవుట్ పేషంట్ విభాగం సాధారణ వైద్య సేవలు రోజుకు 100 నుండి 300 మంది వరకు చూసే సామర్థ్యం కలిగి ఉంటుంది.ఇన్ పేషంట్ విభాగం 30 బెడ్లు లలో పురుషులు, మహిళలు, పిల్లలు విడిగా ఏర్పాటు చేయబడతాయి.ఎమర్జెన్సీ విభాగం 24 గంటల సేవప్రమాదాలు, అత్యవసర చికిత్సప్రసూతి విభాగండెలివరీలు,తల్లి, శిశు సంరక్షణ కోసం ఏర్పాటు చేయబడతాయి.ఆపరేషన్ థియేటర్ చిన్న శస్త్రచికిత్సలు,అత్యవసర సర్జరీలు చేయబడతాయి.డయోగ్నిస్టిక్ ల్యాబ్ రక్తం, మూత్రం, ఇతర పరీక్షలు చేయబడతాయి.ఫార్మసీ (ఔషధ విభాగం) ప్రతి రోగికి ఉచిత మందులు ఇవ్వబడతాయి.రేడియాలజీ ఎక్స్‌రే, స్కానింగ్ అవసరమైన ప్రతి ఒక్కరికి చేయబడతాయి.టీకాలు, ఇమ్యునైజేషన్ విభాగం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంల ద్వారా వయసును బట్టి అవసరమైన ప్రతి ఒక్కరికి టీకాలు ఏర్పాటు చేయడం జరుగుతుంది. డాక్టర్లు నియామకము30 పడకల ఆసుపత్రికి సాధారణంగామెడికల్ ఆఫీసర్ (ఎంబిబిఎస్) ఇద్దరు నుండి ముగ్గురు, గైనకాలజిస్ట్ (ప్రసూతి వైద్యులు) ఒకరు పీడియాట్రిషన్ పిల్లల వైద్యుడు ఒకరు సర్జన్ ఒకరు, అనస్థీషియా డాక్టర్ ఒకరు, జనరల్ ఫిజీషియన్ ఒకరుమొత్తం గా 8 మంది వరకు డాక్టర్లు అవసరం బట్టి ఏర్పాటు చేయడం జరుగుతుంది. సిబ్బంది తో పాటు నర్సింగ్ స్టాఫ్, స్టాఫ్ నర్సులు సుమారు 8 నుంచి 12 మంది వరకు ఏర్పాటు చేయబడతారు. ఏఎన్ఎంలు, జిఎన్ఎమ్ లు 2 నుంచి 4 మంది ఉంటారు. అవసరమైన టెక్నికల్ స్టాఫ్ నియామకంల్యాబ్ టెక్నీషియన్ ఇద్దరు,రేడియోగ్రాఫర్ ఒకరు,ఫార్మసిస్ట్ ఇద్దరు, ఇతర సిబ్బంది వార్డ్ బాయ్స్ ఆరుగురు, ఆయాలు ఆరుగురు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒకరు, రిసెప్షన్ ఒకరు స్వీపర్లు ఐదుగురు సెక్యూరిటీ ముగ్గురుమొత్తం సిబ్బంది సుమారు 40 మంది వరకు ఏర్పాటు చేసే అవకాశం ఉంది.నిర్ధారణ పరికరాలు ల్యాబ్ పరికరాలుహీమోగ్లోబిన్ మీటర్,బ్లడ్ అనలైజర్, మైక్రోస్కోప్, యూరిన్ అనలైజర్, బయోకెమిస్ట్రీ అనలైజర్ ఏర్పాటు చేయబడతాయి.రేడియాలజీ ఎక్స్ రే మెషిన్అల్ట్రాసౌండ్ స్కానర్ ఏర్పాటు.చికిత్స పరికరాలు అత్యవసర పరిస్థితులలోఆక్సిజన్ సిలిండర్లువెంటిలేటర్ ఒకటి లేదా రెండుడిఫిబ్రిలేటర్ ఏర్పాటు.ఆపరేషన్ టేబుల్సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్,అనస్థీషియా మెషిన్.లేబర్ రూమ్, డెలివరీ టేబుల్ఫీటల్ మానిటర్, సక్షన్ మెషిన్ , అత్యవసర పరిస్థితులలో మెరుగైన వైద్యం కోసం రోగిని ఇతర ప్రాంతాలకు తరలించడానికి, ఇతర అవసరాలకు అంబులెన్స్ వాహనములు ఏర్పాటు. నిరంతరం విద్యుత్ అందించడానికి వైద్య సిబ్బందికి, రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జనరేటర్ ఏర్పాటు. పోస్టుమార్టం వంటి కార్యక్రమాలతో పాటు వీటితోపాటు వాటర్ సప్లై, బయోమెడికల్ వెస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటుతో పాటు అవసరమైన పరికరాలన్నీ ప్రభుత్వం వెంటనే సమకూర్చి హాస్పటల్ ప్రారంభించి ప్రతి పేదవానికి వైద్య సేవలు వినియోగంలోకి తేవాల్సిందిగా మండల ప్రజలు కోరుతున్నారు.

---

## ములుగు జిల్లా కోర్ట్ బార్ అసోసియేషన్‌కు స్పోర్ట్స్ & కల్చరల్ సెక్రటరీగా ప్రణయ్ ప్రసాద్ కర్నే ఏకగ్రీవ ఎన్నిక



**ములుగు జిల్లా, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ములుగు జిల్లా కోర్ట్ న్యాయవాదుల బార్ అసోసియేషన్‌లో స్పోర్ట్స్ & కల్చరల్ సెక్రటరీ పదవికి న్యాయవాది ప్రణయ్ ప్రసాద్ కర్నే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ములుగు జిల్లా న్యాయవాదుల ఐక్యతను, పరస్పర విశ్వాసాన్ని ప్రతిబింబిస్తోందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.ఈ సందర్భంగా ప్రణయ్ ప్రసాద్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి ఏకగ్రీవంగా ఎన్నుకున్న న్యాయవాదులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో, సమర్థవంతంగా నిర్వహిస్తూ బార్ అసోసియేషన్ ప్రతిష్టను మరింత పెంచేందుకు కృషి చేస్తానని తెలిపారు.అలాగే ఈ ఎన్నికకు సహకరించిన ములుగు జిల్లా సీనియర్ న్యాయవాదులు మరియు సహచరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి మార్గదర్శకత్వంలో న్యాయవాదుల మధ్య ఐక్యతను పెంపొందించడంతో పాటు స్పోర్ట్స్ మరియు సాంస్కృతిక కార్యక్రమాలను మరింత అభివృద్ధి పరచడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ప్రణయ్ ప్రసాద్ కర్నే ఎన్నికపై ములుగు జిల్లా న్యాయవాదులు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన నాయకత్వంలో బార్ అసోసియేషన్ మరింత అభివృద్ధి చెందాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## చిలుకోయలపాడులో సీసీ రోడ్ల ప్రారంభం గ్రామాభివృద్ధికి మరో ముందడుగు

**గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న చేతుల మీదుగా సీసీ రోడ్ల ప్రారంభం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ**





**సిరోల్ , మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** చిలుకోయలపాడు గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈజీఎస్ ద్వారా 10 లక్షల వ్యయంతో సీసీ రోడ్లను గ్రామ సర్పంచ్ ఊడుగుల వెంకన్న ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిరోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బుడిగం లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఊడుగుల వెంకన్న మాట్లాడుతూ ..గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ మరియు తాగునీటి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ సీసీ రోడ్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ముఖ్య అతిథి బుడిగం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని అన్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని సర్పంచ్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ సభ్యులు,మాజీ వార్డు మెంబర్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, యువత, మహిళలు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రజలు కోరారు.

## కిడ్నాపర్ల చర నుంచి తప్పించుకున్న బాలుడు?.

**- క్షేమంగా ఇంటికి చేరిన వైనం.**

**- ఆర్టీసీ బస్టాండ్ తొరూరులో బంధువులకు అప్పగించిన కంట్రోలర్**

**తొర్రూరు ప్రతినిధి, మార్చ్ 26(పిసీడబ్ల్యూ న్యూస్):** తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. మీ పిల్లలను జాగ్రత్తగా చూసుకోండి ఒంటరిగా బయటికి వదలకండి తిరిగి ఇంటికి వచ్చేదాకా నమ్మకం లేకుండా పోతున్న రోజులవి. పిల్లలను ఎత్తుకు వెళ్లే గ్యాంగులు తిరుగుతున్నాయి ?. కార్లలో పిల్లలను కిడ్నాప్ చేస్తున్నారు జాగ్రత్త వహించండి అనుమానం వచ్చిన వారు ఎవరైనా సరే పోలీసులకు సమాచారం ఇవ్వండి. ఇందుకు నిదర్శనం గురువారం రాయపర్తి లో జరిగిన సంఘటన.వివరాలలోనికి వెళితే వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని విద్యను అభ్యసించే ఒక విద్యార్థి తను ఏదో పని నిమిత్తం బయటకు రావడం జరిగిందని రోడ్డుపై ఒంటరిగా వెళ్తున్న విద్యార్థిని చూసి అటుగా ఆ పిల్లవాడి దగ్గరికి ఒక కారు వచ్చి ఆగిందని అందులోని వ్యక్తి ఒక హోటల్ సమాచారం కావాలని పిల్లవాడిని అడగగా తనకి ఏమీ తెలియని అనడంతో కారులో కూర్చో నేను



తీసుకువెళ్తానని కారు డ్రైవర్ పిల్లవాడితో చెప్పడంతో మామూలుగా కారు ఎక్కిన పిల్లవాడు కొద్ది దూరం ప్రయాణం చేసిన తర్వాత ఆ అబ్బాయికి అనుమానం వచ్చి ఒక ప్రాంతంలో కారు ఆగటంతో డోర్ తీసుకొని పరారు కావడం కావడం జరిగిందని అన్నారు. అక్కడి పరిస్థితిని గమనించిన మరో వ్యక్తి పూర్తి వివరాలు అడిగి తెలుసుకోగా సదరు అబ్బాయి విషయాన్ని ఆ వ్యక్తికి విన్నవించడంతో అబ్బాయిని తీసుకొని ఆర్టీసీ బస్సు ద్వారా బస్టాండ్ చేరుకొని అక్కడ కంట్రోల్ రూమ్ లో కంట్రోలర్ కి అప్పగించారు. రాయపర్తి మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అని తన తండ్రి ఒక వ్యాపారస్తుడు అని తెలపడంతో పిల్లవాడు ఇచ్చిన సెల్ ఫోన్ నెంబర్ ఆధారంగా కంట్రోలర్ తండ్రికి ఫోన్ చేయడంతో పూర్తి విషయాలను తండ్రి ద్వారా తెలుసుకున్న కంట్రోలర్ తన బంధువైన తొర్రూర్ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న మరో వ్యక్తినీ బస్టాండు పంపించారు. అతని ద్వారా పూర్తి వివరాలు తెలుసుకొని పిల్లవాడిని క్షేమంగా ఇంటి వద్దకు చేరుస్తానని బస్టాండ్ లోని కంట్రోల్ కు హామీ ఇవ్వడంతో అతనికి అప్పగించారు పిల్లవాడిని. పిల్లవాడు సుమారు 11 ,12 సంవత్సరాల వయసు ఉంటుంది ధైర్యంతో అతను చేసిన పనికి బస్టాండ్ లోని ప్రతి ఒక్కరు పిల్లవాడు చేసిన సాహసాన్ని అభినందించారు. ఇది వేసవికాలం పరీక్షల సమయం తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించకపోతే ఇలాంటి సంఘటనలు మరెన్నో జరిగే అవకాశాలున్నందున మీరు తగిన జాగ్రత్తలు తీసుకోవడం మేలని పలువురు పిల్లల తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. అదే సమయానికి పీసీ డబ్ల్యూ న్యూస్ జర్నలిస్టు మనోహర్ స్వామి అక్కడికి రావడంతో విషయమంతా తెలుసుకోవడం జరిగింది. ఈ విషయాన్ని బస్టాండ్ స్టేషన్ మేనేజర్ మల్లికార్జున కూడా తెలియపరిచారు.

---

## జర్నలిస్ట్ రాంబాబు పోరాటానికి బీఎస్పీ మద్దతు

**• ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి • బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు**

**• జర్నలిస్ట్ యూనియన్ లు ఇళ్ల స్థలాల పోరాటానికి మద్దతుగా రావాలి • వర్కింగ్ జర్నలిస్ట్ అందరూ ఐకమత్యంతో పోరాడి ఇళ్ల స్థలాలు సాధించుకోవాలి**

**ఖమ్మం ప్రతినిధి, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేపట్టిన సీనియర్ జర్నలిస్ట్ కొరకొప్పుల రాంబాబుకు బహుజన్ సమాజ్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు బాబురావు అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రిలే నిరాహార దీక్ష చేస్తున్న జర్నలిస్ట్ రాంబాబును గురువారం కలిసి బొడ్డు బాబురావు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బొడ్డు బాబురావు.. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయిస్తామని తన మేనిఫెస్టోలో పెట్టిందని గుర్తు చేశారు. అదేవిధంగా ఖమ్మంలో ప్రభుత్వం ఏర్పడక ముందే ఇళ్ల స్థలాలు, ఇండ్లు కట్టించి ఇస్తామని మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డితో పాటు మిగతా ఇద్దరు మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, భట్టి విక్రమార్క లు ఇచ్చిన హామీలను కూడా ఆయన గుర్తు చేశారు. కానీ



జర్నలిస్టులకు మాత్రం ఇళ్ల స్థలాల కాలయాపన జరుగుతూనే ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 23.02 ఎకరాల భూమిని జర్నలిస్టులకు కేటాయించినప్పటికీ ఈ ప్రభుత్వం ఇవ్వడానికి, ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి జాప్యం చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాల భూమిలో ప్రభుత్వ భూమి పేరుతో బోర్డు పెట్టి ఆ మంత్రే కబ్జా చేస్తున్నాడా అనే అనుమానాన్ని కూడా వ్యక్తం చేశారు. అలా చేయకపోతే జర్నలిస్టులకు ఎప్పుడో కేటాయించే వారని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా వారికి కేటాయించిన ఇళ్ల స్థలాలను ఇప్పించాలని, అర్హత కలిగిన జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల ఆలస్యం ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రేపటి భవిష్యత్తు ప్రశ్నార్థకమే అన్నారు. వాడుకొని పదే పదే హామిలిచ్చి జర్నలిస్టులను మోసం చేస్తే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని విమర్శించారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇప్పటికైనా జర్నలిస్ట్ రాంబాబు చేస్తున్న నిరాహార దీక్షకు మద్దతు తెలిపి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి, ఇచ్చిన అమలు చేయాలని ఖమ్మం జిల్లా మంత్రులను కోరారు. గత పదకొండు రోజులుగా రిలే నిరాహార దీక్ష చేస్తున్న సీనియర్ జర్నలిస్టు రాంబాబుకు జర్నలిస్టు యూనియన్లు మద్దతు తెలిపి ఆయన పోరాటంలో భాగస్వామ్యమై ఇండ్ల స్థలాలు సాధించాలని హితవు పలికారు. ఈ సందర్భంగా రాంబాబుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి విజయం సాధించాలని బొడ్డు బాబూరావు ఆకాంక్షించారు.

## గుర్తురూలో సీసీ రోడ్లకు భూమి పూజను చేసిన సర్పంచ్ కవిత బాలకృష్ణ





**తొర్రూరు ప్రతినిధి, మార్చ్ 26(పిసీడబ్ల్యూ న్యూస్):** నూతనంగా సర్పంచ్ ఎన్నికల అనంతరం మొట్టమొదటిసారిగా సిసి రోడ్డును గుర్తుర్ గ్రామంలో సీసీ రోడ్డుకు భూమి పూజలు చేసిన సర్పంచ్ కవితా బాలకృష్ణ. గుర్తుర్ గ్రామంలోనికి రావడానికి మరొక బైపాస్ రోడ్డు నూతనంగా ప్రారంభిస్తున్నారు. తోరూర్ నుండి అన్నారం వైపు వెళ్తున్న ఈ రహదారికి గుర్తురు గ్రామ శివారులో గల గుంజేటి ముసలమ్మ ఎదురుగా నూతన సిసి రోడ్లు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గ్రామ కార్యదర్శి తో సహా వార్డ్ మెంబర్లు, పలువురు నాయకులు ,మాజీ సర్పంచులు ఈ కార్యక్రమం కి హాజరయ్యారు. ఎనిమిది లక్షల రూపాయలతో సిసి రోడ్లు నిర్మిస్తున్నామని 13 ఫీట్ల వెడల్పు, రెండు వందలగజాల పొడుగు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని గ్రామ సర్పంచ్ కవిత బాలకృష్ణ వెల్లడించారు. ఈ రోడ్డు ప్రధాన రహదారి నుండి డబల్ బెడ్ రూమ్ లకు వెళ్లే రహదారి వరకు బైపాస్ రోడ్డు గా గ్రామంలోకి రావడానికి వీలు కలుగుతుందని ఆమె పేర్కొన్నారు. గ్రామస్తులందరికీ ఉపయోగపడేలా ఉందని చక్కటి నిర్ణయం తీసుకున్నట్లు గ్రామస్తులు కూడా ఈ రోడ్డు నిర్మాణంపై హర్షం వ్యక్తం చేశారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గోపాల ప్లాజాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

**పత్తికొండ మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పత్తికొండ మండలంలోని గోపాల ప్లాజాలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జిల్లా కార్యశాల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి పత్తికొండ అసెంబ్లీ కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు అక్కమ్మ తోట రామకృష్ణ, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ రెడ్డి, రజక కార్పొరేషన్ చైర్మన్ సావిత్రమ్మ, కోడుమూరు మాజీ ఎమ్మెల్యే మురళీమోహన్, కర్నూలు జిల్లా ఇన్చార్జ్ అంకల్ రెడ్డి హాజరై కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త అంకితభావంతో పని చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా ప్రయోజన పథకాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లడం ప్రతి కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బూత్







స్థాయిలో పార్టీని మరింత బలంగా నిర్మించుకోవాలని సూచించారు.అదేవిధంగా, ఈ కార్యక్రమంలో పత్తికొండ మండలానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు భారతీయ జనతా పార్టీలో చేరారు. వారికి పార్టీ నాయకులు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఇంకా ఈ కార్యక్రమంలో భాగంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిని అలాగే మైనార్టీ మోర్చా అధ్యక్షురాలిని నియమిస్తూ వారికి బాధ్యతలు అప్పగించారు. ఈ నియామకాలు పార్టీ బలోపేతానికి దోహదపడతాయని నాయకులు విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యశాలలో బిల్డింగ్ కార్పొరేషన్ చైర్మన్ విట్ట రమేష్ వాల్మీకి డైరెక్టర్ మురళి నాయుడు రాష్ట్ర కార్యదర్శి సురవరం గీతా మాధురి. మాజీ జిల్లా అధ్యక్షుడు నాగరాజు యాదవ్. పత్తికొండ బిజెపి మండల అధ్యక్షుడు కరణం నరేష్.మండల ప్రధాన కార్యదర్శి మాలేఖరి. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దండి మల్లికార్జున. పూనా మల్లికార్జున. సిసి రంగన్న. అధికార ప్రతినిధి బ్రహ్మయ్య. ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రామాంజనేయులు. రామ్మోహన్ శంకరయ్య చారి రంగయ్య. లక్ష్మణ స్వామి. సురేంద్ర. గోపాల్ రవీంద్ర. తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై సతీష్




**చిట్యాల మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు లేదా అపరిచితులు అనుమానాస్పదంగా తిరుగుతూ కనిపిస్తే, వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలి. వారితో మాట్లాడేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.వేసవి దృష్ట్యా ముందస్తు జాగ్రత్తలు: ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉండటంతో చాలామంది రాత్రి వేళల్లో ఇంటి ముందు లేదా ఆరుబయట నిద్రిస్తుంటారు. ముఖ్యంగా మహిళలు బయట పడుకునే సమయంలో ఒంటిపై ఉన్న బంగారు ఆభరణాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలి. ప్రస్తుతం మార్కెట్‌లో బంగారం ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, దొంగలు నివాస ప్రాంతాలపై కన్నేసే అవకాశం ఉంది. కావున మీ విలువైన బంగారు నగలను, నగదును సురక్షితమైన ప్రదేశాల్లో భద్రపరుచుకోవాలి.ఎవరైనా అనుమానితులు కనిపిస్తే లేదా ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉందనిపిస్తే భయపడకుండా వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించాలి.ప్రజల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యం. ప్రజలు కూడా పోలీసులకు సహకరించి తగు జాగ్రత్తలు తీసుకుంటూ దొంగతనాల నియంత్రణకు సహకరించాలని ఎస్ఐ సతీష్ అన్నారు.

# పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు: మంత్రి సవిత

**వడ్డెర సామాజిక వర్గీయులకు ఆర్థిక, సామాజిక భరోసే మా లక్ష్యం**

**వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజుల్లో 15 శాతం కేటాయింపులు**

**సీనరేజీలో 50 శాతం మినహాయింపు బిల్లుకు కేబినెట్ లో ఆమోదం**

**ఈ బిల్లుతో వడ్డెర్లకు ఆర్థిక మేలు అంటూ మంత్రి సవిత హర్షం**

**సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కు, మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు**



**అమరావతి మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్ కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్ లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు

**● జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి శీలం బ్రహ్మారెడ్డి**




**కల్లూరు, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆ శ్రీరామచంద్రుడు ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, ఆ శ్రీరామచంద్రుడు ఆశీస్సులు అందరు పై ఉండాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, కిసాన్ కాంగ్రెస్ కల్లూరు మండల అధ్యక్షులు శీలం బ్రహ్మారెడ్డి శ్రీరామనవమి సందర్భంగా ప్రజలందరికీ తన శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం అభివృద్ధికి మన ప్రజా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు: జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి




**కర్నూలు మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి హెచ్చరించారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని సంపూర్ణ ఇండేన్ గ్యాస్ గోడౌన్ ను కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా గ్యాస్ గోడౌన్ ను పరిశీలిస్తూ ప్రతి రోజు ఎన్ని గ్యాస్ సిలిండర్ లను సరఫరా చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ ను పరిశీలిస్తూ, ర 6 డొమెస్టిక్ సిలిండర్లు,11 కమర్షియల్ సిలిండర్ లు తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం మీద అసహనం వ్యక్తం చేస్తూ, వెంటనే వారికి నోటీస్ లు ఇవ్వాలని కలెక్టర్ డి ఎస్ ఓ ను ఆదేశించారు.

ఈ సందర్భంగా గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు గ్యాస్ డెలివరీ లో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.అదే విధంగా గో డౌన్ పరిధిలో నిబంధనల ప్రకారం అగ్ని మాపక భద్రతా చర్యలను పాటించకపోవడం ఏంటని ప్రశ్నిస్తూ, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అగ్నిమాపక శాఖ అధికారిని ఆదేశించారు. గ్యాస్ డెలివరీ బాయ్ లకు జీత భత్యాలు సరిగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, అప్పుడే వారు గ్యాస్ డెలివరీ చేసే ఇంటి వద్ద అధిక వసూలు చేయరని కలెక్టర్ తెలిపారు. వారికి జీత భత్యాలు ఇవ్వకపోవడం వల్ల అధిక డబ్బులు వసూలు చేస్తున్నారని, అందువల్ల పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ లో ప్రజల నుండి నెగెటివ్ ఫీడ్ బ్యాక్ వస్తుందని కలెక్టర్ తెలిపారు.

డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుండి అదనంగా డబ్బులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు.జిల్లాలో గ్యాస్ కొరత లేదని, 18 వేల సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఆందోళన చెందవద్దని కలెక్టర్ ప్రజలకు సూచించారు.జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ మాట్లాడుతూ ప్రజలు గ్యాస్ ను పొదుపుగా వాడుకోవాలని, డొమెస్టిక్ సిలిండర్లను వంటకు మాత్రమే ఉపయోగించుకోవాలని, గీజర్లకు, వాహనాలకు, ఇతర అవసరాలకు వాడుకోకూడదని జాయింట్ కలెక్టర్ సూచించారు.కార్యక్రమంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఎస్ఓ రాజా రఘువీర్, అగ్ని మాపక శాఖ అధికారి జయసింహ, లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ రాముడు తదితరులు పాల్గొన్నారు.


## డ్రైవర్స్ కాలనీలో వేడుకగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి నిజరూప దర్శనం



**ఉరవకొండ, మార్చి 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఉరవకొండ పట్టణం లోని డ్రైవర్స్ కాలనీలో కొలువై ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో గురువారం ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రతి గురువారం నిర్వహించే ఆనవాయితీలో భాగంగా, స్వామి వారు భక్తులకు నిజరూప దర్శనంలో దర్శన మిచ్చారు.ఆధ్యాత్మిక కార్య క్రమాలు:ఉదయం నుండే స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు విశేష పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి నిజరూప దర్శనం కల్పించారు.భక్తుల తాకిడి:ఈ విశేష దర్శనాన్ని భాగ్యం కోసం డ్రైవర్స్ కాలనీతో పాటు ఉరవకొండ గ్రామ పరిసర ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం "గోవింద నామ" స్మరణతో మారుమోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు తగిన ఏర్పాట్లు చేశారు.ప్రతి వారం జరిగే ఈ నిజరూప దర్శనం వల్ల భక్తులకు సకల శుభాలు కలుగుతాయని ఆలయ అర్చకులు తెలియజేశారు.

# సీజన్ మధ్యలో బరిలోకి దిగుతా...

## ● కెప్టెన్ ప్యాట్ కమిన్స్ వెల్లడి



ఐపీఎల్ 2026 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు ఆ జట్టు కెప్టెన్ ప్యాట్ కమిన్స్ గుడ్ న్యూస్ చెప్పాడు. వెన్ను గాయంతో బాధపడుతున్న తాను వేగంగా కోలుకుంటున్నానని, సీజన్ మధ్యలో బరిలోకి దిగుతానని తెలిపాడు. ఇంగ్లండ్‌తో యాషెస్ సిరీస్ సందర్భంగా వెన్ను గాయానికి గురైన ప్యాట్ కమిన్స్.. అప్పటి నుంచి ఆటకు దూరంగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ గాయం కారణంగానే అతను ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2026 కూడా ఆడలేదు. ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌లకు కూడా ప్యాట్ కమిన్స్ దూరమయ్యాడు. అతని గైర్హాజరీలో సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్సీ బాధ్యతలను ఇషాన్ కిషన్‌కు అప్పగించారు. గాయంతో ఆరంభ మ్యాచ్‌లకు దూరమైనా.. ప్యాట్ కమిన్స్ బుధవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలిసాడు. గాయంతో ఇబ్బంది పడుతున్నా జట్టుతో కలిసి అతను ప్రయాణించనున్నాడు. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో బుధవారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో కమిన్స్ పాల్గొన్నాడు. వార్మప్‌లు, ఫీల్డింగ్, క్యాచ్‌లు ప్రాక్టీస్ చేశాడు. తక్కువ రనప్‌తో ఖాళీ నెట్స్‌లో కొన్ని బంతులు కూడా బౌలింగ్ చేశాడు. తాజాగా టీమ్ సోషల్ మీడియా టీమ్‌తో మాట్లాడిన కమిన్స్.. తాను కోలుకుంటున్నానని.. సీజన్ మధ్యలో జట్టుకు అందుబాటులోకి వస్తానని చెప్పాడు.

# చరిత్ర సృష్టించనున్న భువనేశ్వర్ కుమార్

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుస్టార్ పేసర్ భువనేశ్వర్ కుమార్.. సరికొత్త చరిత్రను లిఖించేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో భాగంగా తన పాత జట్టు సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగే తొలి మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ రెండు వికెట్లు తీస్తే వరల్డ్ రికార్డ్ నమోదు చేయనున్నాడు. ఐపీఎల్ కెరీర్‌లోనే 200 వికెట్లు తీసిన తొలి పేసర్‌గా చరిత్రకెక్కనున్నాడు. ఇప్పటివరకు 190 మ్యాచులు ఆడిన ఈ ఆర్‌సీబీ స్వింగ్ కింగ్ 27.33 సగటుతో 198 వికెట్లు పడగొట్టాడు. ఇందులో రెండు ఐదు వికెట్ల ప్రదర్శనలు, రెండు నాలుగు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయి. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ల జాబితాలో పంజాబ్ కింగ్స్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మాత్రమే అతని కంటే ముందున్నాడు. అత్యధిక ఐపీఎల్ వికెట్లు తీసిన పేసర్ల



జాబితాలో భువనేశ్వర్ కుమార్ తర్వాత ముంబై ఇండియన్స్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా ఉన్నాడు. అతను 145 మ్యాచుల్లో 22.02 సగటుతో 183 వికెట్లు తీశాడు. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ డ్వేన్ బ్రావో 161 మ్యాచుల్లో 183 వికెట్లతో బుమ్రా సరసన నిలిచాడు. ఈ సీజన్‌లో బుమ్రా 200 వికెట్ల మైలురాయి అందుకునే అవకాశం ఉంది. ఐపీఎల్ 2025 మెగా వేలంలో భువనేశ్వర్ కుమార్‌ను ఆర్‌సీబీ రూ.10.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. వేలంలో లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్ జట్లతో పోటీపడి మరి కొనుగోలు చేసింది. ఆ సీజన్‌లో 14 ఇన్నింగ్స్‌ల్లో 17 వికెట్లతో ఆర్‌సీబీ విజయంలో భువీ కీలక పాత్ర పోషించాడు. ఆర్‌సీబీ తరపున అత్యధిక వికెట్లు తీసిన రెండో బౌలర్‌గా నిలిచాడు. 36 ఏళ్ల భువనేశ్వర్ కుమార్‌కు కొత్త బంతితో అద్భుతమైన రికార్డు ఉంది. పవర్‌ప్లే ఓవర్లలో అతను అత్యధికంగా 79 ఐపీఎల్ వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ఈ జాబితాలో ముంబై ఇండియన్స్ లెఫ్ట్ ఆర్మ్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ మాత్రమే ఈ భారత వెటరన్‌కు దగ్గరగా ఉన్నాడు. పవర్‌ప్లేలో తీసిన మొత్తం 79 వికెట్లలో 29 వికెట్లను ఇన్నింగ్స్ మొదటి ఓవర్‌లోనే పడగొట్టడం అతని ప్రత్యేకత. గత సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన గత మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ 43 పరుగులిచ్చి ఒకే వికెట్ తీసాడు. ట్రావిస్ హెడ్ మాత్రమే ఔట్ చేశాడు. ఈ మ్యాచ్‌లో ఇషాన్ కిషన్ 94 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్ల బ్లాక్ దందా..

## ● కర్ణాటక ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు




ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభ మ్యాచ్‌కు ముందే బెంగళూరులో టికెట్ల లొల్లి మొదలైంది. మార్చి 28న స్థానిక చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఈ హై ఓల్టేజ్ మ్యాచ్‌కు సంబంధించిన టికెట్ల పంపిణీ వ్యవహారం ఇప్పుడు కర్ణాటకలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. మ్యాచ్ చూసేందుకు మంత్రులు, అధికార పార్టీ ఎమ్మెల్యేలు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత పాస్‌లు లేదా వీఐపీ టికెట్లు ఇవ్వకపోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్యే విజయానంద కాశప్పనవర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం తీరును ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. ప్రభుత్వ స్థలంలో స్టేడియం నిర్మించుకుని, ప్రభుత్వం నుంచి అన్ని రకాల మౌలిక సదుపాయాలు, ఇతర సహకారాలు పొందుతున్న కేఎస్‌సీఏ కనీసం ప్రజాప్రతినిధులను గౌరవించడం లేదని ఆయన ఆరోపించారు. ఎమ్మెల్యేల కుటుంబాలకు కనీస ప్రాధాన్యం ఇవ్వకపోవడం దారుణమంటూ ఆయన బహిరంగంగానే తన అసంతృప్తిని వ్యక్తం చేయడం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. మార్చి 28న జరిగే తొలి మ్యాచ్ కోసం మంత్రులు, ఎమ్మెల్యేలకు ఇప్పటివరకు ఎలాంటి టికెట్లు కేటాయించలేదని కాశప్పనవర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ సౌకర్యాలు వాడుకుంటూనే తమను కేఎస్‌సీఏ అధికారులు అవమానిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాప్రతినిధులైన తాము సామాన్యుల్లా క్యూలైన్లలో నిలబడి టికెట్లు కొనుగోలు చేయలేమని తేల్చి చెప్పారు. కాబట్టి ప్రొటోకాల్ ప్రకారం ఒక్కో ఎమ్మెల్యేకు కనీసం ఐదు వీఐపీ టికెట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వీఐపీల హోదాను దృష్టిలో ఉంచుకుని క్రికెట్ అసోసియేషన్ తగిన విధంగా వ్యవహరించాలని ఆయన హితవు పలికారు. కేవలం వీఐపీల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా, టికెట్ల విక్రయాల్లో కేఎస్‌సీఏ భారీ అక్రమాలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు చేశారు. బ్లాక్ మార్కెట్‌లో టికెట్లను యథేచ్ఛగా అమ్ముకుంటున్నారని విమర్శించారు. అధికారికంగా రూ.5 వేల ధర ఉన్న టికెట్‌ను రూ.35 వేలకు అక్రమంగా విక్రయిస్తున్నారని ఆరోపించారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ ప్రారంభమైన కొద్ది నిమిషాల్లోనే టికెట్లు అన్నీ అమ్ముడైపోయినట్లు చూపిస్తున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలతో ఈ వివాదం ఇప్పుడు రాజకీయ రంగు పులుముకుంది. మరోవైపు సామాన్య క్రికెట్ అభిమానులు సైతం టికెట్ల విక్రయాల్లో పారదర్శకత లోపించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గంటల తరబడి ఆన్‌లైన్‌లో వేచి చూసినా టికెట్లు దొరకడం లేదని ఫ్యాన్స్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అసలు టికెట్లు ఎవరికి అమ్ముతున్నారో క్రికెట్ బోర్డు స్పష్టం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఎమ్మెల్యే చేసిన ఈ తీవ్రమైన ఆరోపణలు, బ్లాక్ మార్కెటింగ్ విమర్శలపై కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి వివరణ ఇవ్వలేదు.




# మరో టైటిల్‌పై సన్‌రైజర్స్ గురి

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మరో టైటిల్‌పై గురిపెట్టింది. చివరగా ఆరెంజ్ ఆర్మీ డేవిడ్ వార్నర్ సారథ్యంలో 2016లో టైటిల్ అందుకుంది. ఆ తర్వాత 2018, 2024 సీజన్లలో ఫైనల్ చేరినా విజేతగా నిలవలేకపోయింది. గతేడాది పేలవ ప్రదర్శనతో ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. ఈ సారైనా మెరుగైన ప్రదర్శన చేసి టైటిల్ అందుకోవాలనే కసితో ఉంది. అయితే ఫిట్‌నెస్ సమస్యలతో ప్యాట్ కమిన్స్ ఆరంభ మ్యాచ్‌లకు దూరం కావడం జట్టుకు గట్టి ఎదురుదెబ్బ. విధ్వంసకర బ్యాటర్లతో బ్యాటింగ్ విభాగం బలంగా ఉన్నా బౌలింగ్ విభాగం బలహీనంగా ఉంది. ప్యాట్ కమిన్స్ లేని లోటును తీర్చే బౌలర్ ఎవరా? అనేది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మారింది. అంతేకాకుండా వేలంలోకి వదిలేసిన మహమ్మద్ షమీ స్థానాన్ని భర్తీ చేసే బౌలర్ ఎవరూ జట్టులో కనిపించడం లేదు. దాంతోనే సన్‌రైజర్స్ హైదరాబాద్ 250ం పరుగులు చేసినా మ్యాచ్ గెలవలేదని ఆకాశ్ చోప్రా వంటి విశ్లేషకులు బల్ల గుద్ది చెబుతున్నారు. విధ్వంసకర బ్యాటర్లు జట్టులో ఉన్నా.. దూకుడుగా ఆడి ఆల్‌టైమ్ రికార్డు స్కోర్లు నమోదు చేసినా.. జట్టు గెలుస్తుందా? అంటే చెప్పలేని పరిస్థితి నెలకొంది. గత సీజన్‌లోనూ పేలవ బౌలింగ్ సన్‌రైజర్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. ప్రాక్టీస్‌లో ఆరెంజ్ ఆర్మీ విధ్వంసకర బ్యాటర్లే దూకుడుగా ఆడి బౌలర్ల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారనే వాదన కూడా ఉంది. ఈ క్రమంలోనే దూకుడే జట్టుకు బలం, బలహీనతగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గత సీజన్లలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్లాట్ పిచ్‌లపై ఆడిన మ్యాచ్‌ల్లో గెలవగా.. స్లో వికెట్స్‌పై ఓటమిపాలైంది. కాస్త నెమ్మదిగా ఉన్న పిచ్‌పై సన్‌రైజర్స్ బ్యాటర్లు తేలిపోతుండగా..
బౌలర్లు పూర్తిగా చేతులెత్తేస్తున్నారు. ఈ సమస్యను అధిగమించేందుకే సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ బౌలర్లను కొనుగోలు చేసింది. స్మరణ్ రవిచంద్రన్, హర్ష్ దూబె, శివాంగ్ కుమార్, ప్రఫుల్ హింగె, శివమ్ మావి, సకిబ్ హుస్సేన్, క్రైనిస్ ఫులెట్రా అనే బౌలర్లను కొనుగోలు చేసింది.
అయితే ఇందులో మెజార్టీ ఆటగాళ్లకు ఐపీఎల్ ఆడిన అనుభవం లేదు. వీళ్లలో ఏ ఇద్దరు అసాధారణ ప్రదర్శన కనబర్చినా సన్‌రైజర్స్ బౌలింగ్ కష్టాలు తీరుతాయి. లేదంటే జట్టు మరోసారి ప్లే ఆఫ్స్ చేరకుండా అస్సాం ట్రైన్ ఎక్కాల్సిందే.

# పాకిస్థాన్ ఆటగాళ్లపై వార్నర్ ఆగ్రహం



పాకిస్థాన్ ఆటగాళ్లపై ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ డేవిడ్ వార్నర్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ ప్రీమియం ఆటగాళ్లకు కనీస ఇంగిత జ్ఞానం లేదని, ప్రెస్‌మీట్‌లో ఎలా ఉండాలో కూడా తెలియదని అసహనం వ్యక్తం చేశాడు. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2026 సీజన్ నేపథ్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో డేవిడ్ వార్నర్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) 2026 సీజన్‌కు నేడు తెరలేవనుంది. ఈ క్రమంలో బుధవారం లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో కెప్టెన్ల రౌండ్ టేబుల్ ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ టోర్నీలో కరాచీ కింగ్స్‌కు సారథ్యం వహిస్తున్న డేవిడ్ వార్నర్.. పాక్ ఆటగాళ్ల తీరును తప్పుబడుతూ అసహనం వ్యక్తం చేశాడు. ప్రెస్ మీట్‌లో వార్నర్ తన జట్టు వ్యూహాల గురించి సీరియస్‌గా వివరిస్తుండగా.. పక్కనే కూర్చున్న ఇతర జట్ల కెప్టెన్లు షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్, సౌద్ షకీల్ ఒకరిపై ఒకరు జోకులు పేల్చుకుంటూ నవ్వుకున్నారు. వార్నర్ చెప్పే మాటలను పట్టించుకోలేదు. దాంతో అతను తీవ్ర ఆగ్రహానికి గురయ్యాడు. 'అసలు ఇక్కడ ఏం జరుగుతోంది? ఇలా అడుగుతున్నందుకు క్షమించండి. ఇక్కడ కొంతమంది స్కూల్ పిల్లల్లా ప్రవర్తిస్తున్నారు. వీళ్లు తమను తాము ప్రీమియం ప్లేయర్స్ అని పిలుచుకుంటున్నారు. కానీ వీరి ప్రవర్తన మాత్రం చిన్న పిల్లల కంటే అధ్వాన్నంగా ఉంది. ఒక ప్రెస్ కాన్ఫరెన్స్‌లో ఎలా ప్రవర్తించాలో కూడా వీరికి తెలియదా?'అని మండిపడ్డాడు. డేవిడ్ వార్నర్ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. వార్నర్‌ను కొందరు తప్పుబడుతుంటే మరికొందరు సమర్థిస్తున్నారు. అంతర్జాతీయ ప్రెస్ మీట్స్‌లో ప్రొఫెషనలిజం ఉండాల్సిందేనని వార్నర్‌కు మద్దతు తెలుపుతున్నారు.

# టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే నా లక్ష్యం


## ● ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా వ్యాఖ్యలు



టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన లక్ష్యమని ఢిల్లీ క్యాపిటల్స్ ఓపెనర్ పృథ్వీ షా అన్నాడు. అందుకోసం ఎంతకైనా తెగిస్తానని, 200 శాతం కష్టపడుతానని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ వేలంలో అన్‌సోల్డ్‌గా నిలిచిన పృథ్వీ షాను ఈ సీజన్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ కనుకరించి రూ.75 లక్షల కనీస ధరతో కొనుగోలు చేసింది. అతనికి తుది జట్టులో చోటు దక్కుతుందా? లేదా? అనేది గ్యారెంటీ లేదు. ఐపీఎల్ 2026 సీజన్ నేపథ్యంలో ఓ వార్తా ఎజెన్సీతో మాట్లాడిన పృథ్వీ షా.. టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడమే తన ఏకైక లక్ష్యమని చెప్పాడు. 'టీమిండియాలోకి రీఎంట్రీ ఇవ్వడం కోసం నేను ఇంకా క్రికెట్ ఆడుతున్నాను. ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు. అందుకోసం నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కంటే మూడు రెట్లు ఎక్కువ కష్టపడుతున్నాను. వాస్తవానికి ఈ విషయం గురించి మాట్లాడటానికి నాకు ఇష్టం లేదు. కానీ భారత జట్టులోకి తిరిగి రావడానికి, ట్రోఫీని గెలవడానికి నా సాయశక్తులా ప్రయత్నిస్తాను. జట్టు విజయం కోసం 100 శాతం కాదు.. 200 శాతం కృషి చేస్తాను. గత కొన్నేళ్లుగా నేను ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొన్నాను. వాటన్నింటినీ నేను చిరనవ్వుతో స్వీకరించాను. నేను తిరిగి జట్టులోకి వచ్చినా.. అవన్నీ నా మనసులోనే ఉంటాయి. టీమిండియాలోకి రావాలంటే ఒకటే మార్గం. కష్టపడాలి.. సాయశక్తుల కృషి చేయాలి. తప్పుల నుంచి పాఠాలు నేర్చుకోవాలి. ఢిల్లీ క్యాపిటల్స్ తుది జట్టులో చోటు గురించి ఆలోచించడం లేదు. ఒకవేళ కేఎల్ రాహుల్ ఓపెనర్‌గా బరిలోకి దిగితే.. అతనితో కలిసి ఎవరు ఆడినా బాగా ఆడాలి. నేనే ఓపెనింగ్ చేయాలని కోరుకోవడం లేదు. ఎవరు ఓపెనింగ్ చేసినా.. జట్టుకు విజయాన్ని అందించాలి. తుది జట్టులో ఖచ్చితంగా పోటీ ఉంది. మీరు రంజీ ట్రోఫీ ఆడినా.. ఐపిఎల్ , టీమిండియా, ఇండియా-ఏ తరపున ఆడినా క్రికెట్‌లో పోటీ అనేది ఉంటుంది. ప్రస్తుతం 10 మంది ఓపెనర్లు ఉన్నారు. కాబట్టీ పోటీ ఖచ్చితంగా ఉంటుంది.'అని పృథ్వీ షా చెప్పుకొచ్చాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్‌లోకి తారాజువ్వలా దూసుకొచ్చిన పృథ్వీ షా అంతే వేగంగా జట్టుకు దూరమయ్యాడు. టీమిండియా భవిష్యత్తు సారథి అవుతాడని ప్రశంసలు అందుకున్న ఈ ముంబై కుర్రాడు.. ప్రస్తుతం ఐపీఎల్‌లోనూ నిలదొక్కుకోలేకపోతున్నాడు. గాయాలు, ఫిట్‌నెస్ సమస్యలతో పాటు చెడు స్నేహాలు పృథ్వీ షా కెరీర్‌ను నాశనం చేశాయి.

### పాక్‌పై దాడుల కథతో వివేక్ అగ్నిహోత్రి కొత్త సినిమా

# 'ఆపరేషన్ సిందూర్'



'ది కశ్మీర్ ఫైల్స్', 'ది వ్యాక్సిన్ వార్' వంటి చిత్రాలతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన దర్శకుడు వివేక్ అగ్నిహోత్రి తన తదుపరి ప్రాజెక్టును ప్రకటించారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో తెరకెక్కనున్న ఈ సినిమా కోసం ప్రముఖ నిర్మాణ సంస్థ టీ-సిరీస్ అధినేత భూషణ్ కుమార్‌తో చేతులు కలిపినట్లు ఆయన వెల్లడించారు. సరిహద్దు అవతల భారత సైన్యం నిర్వహించిన రహస్య సైనిక చర్యల ఆధారంగా ఈ చిత్రం ఉండబోతోందని తెలిపారు. ఈ సినిమా కథకు లెఫ్టినెంట్ జనరల్ కేజేఎస్ 'టినీ' ధిల్లాన్ రాసిన "ఆపరేషన్ సిందూర్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఇండియాస్ డీప్ స్ట్రైక్స్ ఇన్‌సైడ్ పాకిస్థాన్" అనే పుస్తకం ఆధారం. ఈ విషయాన్ని వివేక్ అగ్నిహోత్రి ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్నారు. "ఉపఖండంలో భద్రతా నిర్వచనాన్ని మార్చేసి, పాకిస్థాన్ అణు బూటకాన్ని బట్టబయలు చేసిన కథ 'ఆపరేషన్ సిందూర్'. దీనికోసం నేను, భూషణ్ కుమార్ చేతులు కలిపాం" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. కేవలం సంచలనం సృష్టించడానికి కాదని, వాస్తవాలను స్పష్టంగా సినిమా మాధ్యమం ద్వారా చెప్పడానికే ఈ సినిమా తీస్తున్నట్లు వివరించారు. పుస్తకంలోని వివరాల ప్రకారం 2025 ఏప్రిల్ లో జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం వద్ద జరిగిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడికి ప్రతీకారంగా భారత సైన్యం మేలో 'ఆపరేషన్ సిందూర్' పేరుతో ఒక సైనిక చర్యను ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌లో భాగంగా పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని జైషే మహ్మద్, లష్కరే తోయిబా వంటి ఉగ్రవాద సంస్థల స్థావరాలపై భారత్ మిస్సైల్ దాడులు చేసింది. ఈ వాస్తవ ఘటనల ఆధారంగా భారత సాయుధ దళాలలోని పలు విభాగాల నుంచి సమాచారం సేకరించి, క్షేత్రస్థాయిలో విస్తృతమైన పరిశోధన చేసి ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. ఉపఖండ భద్రతా పరిణామాలను మార్చేసిన ఈ సైనిక వ్యూహాలను వెండితెరపై ఆవిష్కరించడమే ఈ సినిమా లక్ష్యమని వివేక్ అగ్నిహోత్రి స్పష్టం చేశారు.

# బాలకృష్ణకు లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్..

# ఢిల్లీ సీఎం చేతుల మీదుగా ప్రదానం

ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అరుదైన గౌరవం అందుకున్నారు. భారతీయ చిత్ర పరిశ్రమకు దశాబ్దాలుగా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఆయనకు ప్రతిష్ఠాత్మక 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' (జీవితకాల సాఫల్య) పురస్కారం లభించింది. దేశ రాజధాని ఢిల్లీలో బుధవారం ప్రారంభమైన 'అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఢిల్లీ (×ఖీఖీఐ) 2026' వేడుకల్లో ఆయన ఈ అవార్డును స్వీకరించారు.

ఢిల్లీలోని భారత్ మండపంలో ఘనంగా జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తా చేతుల మీదుగా బాలకృష్ణ ఈ పురస్కారాన్ని అందుకున్నారు. బాలకృష్ణతో పాటు సీనియర్ నటి షర్మిలా ఠాగూర్, దివంగత నటుడు ధర్మేంద్రకు కూడా జీవితకాల సాఫల్య పురస్కారాలను ప్రకటించారు. ధర్మేంద్ర తరఫున ఆయన కుటుంబ సభ్యులు ఈ అవార్డును స్వీకరించారు. ఈ వేడుకలను ఢిల్లీ సీఎం రేఖా గుప్తా, మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. బాలకృష్ణకు ఈ గౌరవం దక్కడం పట్ల ఆయన అభిమానులు, సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# గుండెలు పిండేసిన ప్రియాంక చోప్రా!




గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా కేవలం వెండితెరపైనే కాదు. నిజ జీవితంలోనూ ఎంతో మందికి స్ఫూర్తినిస్తుంటారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె చేసిన వ్యాఖ్యలు సామాన్య మధ్యతరగతి ప్రజల గుండెలను పిండేశాయి. సమాజంలో -విజయం- అనే పదానికి ఉన్న అర్థాన్ని ఆమె పూర్తిగా మార్చేసారు. ప్రతిరోజూ తమ ఇష్టం లేని పనిని కూడా బాధ్యత కోసం చేసేవారే అసలైన విజేతలని కొనియాడారు. -చాలా మందికి తాము చేసే ఉద్యోగాలంటే ఇష్టం ఉండదు. కానీ తమ కుటుంబాలను పోషించుకోవడానికి, పిల్లల భవిష్యత్తు కోసం, కడుపు నింపుకోవడం కోసం వారు ప్రతిరోజూ ఆ ఇష్టం లేని పనులకే వెళ్తుంటారు. అలాంటి వారు పడే కష్టం, వారు చూపే అంకితభావం నా దృష్టిలో అత్యంత గొప్ప విజయం అని పేర్కొన్నారు. కేవలం లక్ష్యాలను సాధించే వారు మాత్రమే విజేతలు కాదు. కడుపు నింపుకోవడానికి బాధ్యతలను మోసేవారు కూడా వీరులే అని పీసీ అభిప్రాయపడ్డారు. సాధారణంగా సెలబ్రిటీలు -మీకు నచ్చిన పనినే చేయండి.. అప్పుడే విజయం వస్తుంది- అని చెబుతుంటారు. కానీ ప్రియాంక మాత్రం చాలా మంది వాస్తవ జీవితాన్ని ప్రస్తావించారు. -ప్రతి ఒక్కరికీ తమకు నచ్చిన పని చేసే అవకాశం దొరకదు. ఇష్టం లేకపోయినా ముఖంపై చిరునవ్వుతో బాధ్యతను నెరవేర్చే వ్యక్తిలో ఉండే ఆత్మస్థైర్యం సామాన్యమైంది కాదు. ఆ పట్టుదలే వారిని నా దృష్టిలో ఒక సూపర్ హీరోని చేస్తుంది- అని చెప్పుకొచ్చారు. ఇప్పుడీ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా ప్రైవేట్ ఉద్యోగాలు చేస్తూ ఒత్తిడిలో ఉన్న యువత, ప్రియాంక మాటలతో ఎంతో ఊరట పొందుతున్నారు. ఒక స్టార్ హోదాలో ఉండి కూడా సామాన్యుల కష్టాలను, వారి జీవన పోరాటాన్ని ఇంత సున్నితంగా అర్థం చేసుకోవడం ప్రియాంకలోని మానవత్వాన్ని చాటి చెబుతోందని నెటిజన్లు ప్రశంసిస్తున్నారు. ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు సక్సెస్ అనే మాటకు ఒక కొత్త నిర్వచనాన్ని ఇచ్చింది. కెరీర్ లో ఎత్తుపల్లాలను చూసి కుంగిపోకుండా? కుటుంబాన్ని కాపాడుకోవడమే అతిపెద్ద లక్ష్యంగా పెట్టుకుని పోరాడే ప్రతి సామాన్యుడికి ఆమె మాటలు ఒక పెద్ద సెల్యూట్ లా నిలిచాయి.

# ప్రధాని మోదీపై 'కాంతార' నటుడు ఫైర్

అంతర్జాతీయ ఉద్రిక్తతలు, ఇంధన కొరత నేపథ్యంలో దేశ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధాని మోదీ పిలుపునివ్వడంపై 'కాంతార' నటుడు కిషోర్ సోషల్ మీడియా వేదికగా విరుచుకుపడ్డారు. గత పదేళ్లలో దేశాన్ని కులమతాల వారీగా విడగొట్టి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని కలిసి ఉండాలని అడుగుతున్నారని ఆయన ప్రశ్నించారు.

దేశాన్ని హిందువులు, ముస్లింలు, క్రైస్తవులుగా విడగొట్టి ప్రజల మధ్య ద్వేషాన్ని నింపిన తర్వాత, ఇప్పుడు విపత్తులు వస్తున్నాయని అందరినీ ఏకం కావాలని కోరడం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. నోట్ల రద్దు, రఫేల్ ఒప్పందం, కరోనా లాక్‌డౌన్, అగ్నివీర్, వ్యవసాయ చట్టాల వంటి కీలక నిర్ణయాల సమయంలో ప్రజలను, ప్రతిపక్షాలను కనీసం సంప్రదించారా? అని నిలదీశారు. కరోనా సమయంలో సుమారు 50 లక్షల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం వారిని లెక్కలోకి తీసుకోలేదని కిషోర్ మండిపడ్డారు. ప్రజలు గొర్రెల మందలా చావడానికి సిద్ధంగా లేరని హెచ్చరించారు. మణిపూర్, కశ్మీర్, లడఖ్ సమస్యలపై ప్రధాని మౌనాన్ని ఆయన తప్పుబట్టారు.

యుద్ధ నేరాలకు పాల్పడుతున్న దేశాధినేతలను (ఇజ్రాయెల్) కౌగిలించుకునే ముందు ప్రజల అనుమతి తీసుకున్నారా? అని ప్రశ్నిస్తూ, ప్రధాని తీరును 'నాన్-బయోలాజికల్ మ్యాడ్నెస్' (అశాస్త్రీయమైన వెర్రితనం)గా అభివర్ణించారు. దేశ అత్యున్నత పదవికి గౌరవం ఇవ్వలేని వారు ఆ పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు.



# కరుప్పు.. సూర్య కమ్ బ్యాక్ పక్కా?

కోలీవుడ్ స్టార్ హీరోల్లో సూర్య స్టైల్ ప్రత్యేకం. రెగ్యులర్ కమర్షియల్ సినిమాలకు పూర్తి భిన్నంగా కథాబలమున్న సినిమాలతో పాటు సరికొత్త కథలు, క్యారెక్టర్లతో ప్రత్యేక గుర్తింపుని సొంతం చేసుకున్న సూర్య గత కొంత కాలంగా వరుస ఫ్లాపులు, డిజాస్టర్లతో సతమతమవుతూ రేసులో వెనబడిపోయారు. ఒక దశలో వరుస బ్లాక్ బస్టర్లని సొంతం చేసుకున్న సూర్య ఇప్పుడు సరైన హిట్ల కోసం ఎదురు చూస్తున్నాడు. -జైభీమ్- తరువాత సూర్య హిట్టు మాట విని ఏళ్లు గడుస్తున్నాయి. సామాజిక సమస్య నేపథ్యంలో చేసిన -ఈటీ- ఫలితాన్ని ఇవ్వలేదు.

భారీ అంచనాలతో పాన్ ఇండియా వైడ్‌గా సంచలనాలు సృష్టించాలని చేసిన ఫాంటసీ యాక్షన్ మూవీ -కంగువా- బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచి షాక్ ఇచ్చింది. రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో నిర్మిస్తే అందులో రూ.100 కోట్లు మాత్రమే తిరిగి రాబట్టి డిజాస్టర్‌గా బాప్ అనిపించుకుంది. రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా చేసిన -రెట్రో- కూడా ఇదే ఫలితాన్ని అందించి సూర్యని ఆలోచనలో పడేసింది. దీంతో కంగారుపడిన సూర్య ఆలోచించి అడుగులు వేయడం మొదలు పెట్టారు.

సక్సెస్ కోసం ఆర్జే బాలాజీ చెప్పిన -కరుప్పు- కథని నమ్మి రూటెడ్ స్టోరీతో సినిమా చేశారు. త్రిష కథానాయికగా నటించిన ఈ మూవీ రిలీజ్‌కు రెడీ అయినా ప్రస్తుతం ఉన్న పోటీ దృష్ట్యా మేకర్స్ ఈ మూవీ రిలీజ్‌ని మే 14కు వాయిదా వేశారు. దీనితో పాటు తెలుగు డైరెక్టర్ వెంకీ అట్లూరితో కలిసి తెలుగు స్ట్రెయిట్ ఫిల్మ్ -విశ్వనాథ్ అండ్ సన్స్- చేశారు.



# ఓవైపు కామెడీ.. ఓవైపు హారర్..

# ఆసక్తికరంగా 'రాకాస' ట్రైలర్

సంగీత్ శోభన్, నయన్ సారిక జంటగా నటిస్తున్న చిత్రం 'రాకాస'. హారర్ కామెడీ జోనర్‌లో ఈ సినిమాను మానస శర్మ తెరకెక్కించారు. ఇప్పటికే విడుదలైన సినిమా టీజర్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. ఓవైపు కామెడీతో నవ్వులు పూయిస్తూనే.. మరోవైపు హారర్‌తో భయపెడుతోంది ఈ సినిమా ట్రైలర్. ఇక ఈ సినిమాలో గెటప్ శ్రీను, తనికెళ్ల భరణి, బ్రహ్మాజీ తదితరులు కీలక పాత్రలు పోషించారు. అనుదీప్ దేవ్ ఈ సినిమాకి సంగీతం అందించాడు. పింక్ ఎలిఫాంట్ పిక్చర్స్ బ్యానర్‌పై నిహారిక కొణిదెల ఈ సినిమాని నిర్మించింది. ఈ సినిమా ఏప్రిల్ 3వ తేదీన విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్‌ని మీరు చూసేయండి...

